Registered No. 1118

విడి ప్రతి అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 15-9-41 సోమవారము MADRAS, MONDAY SEPTEMBER 15 1941 ★ No. 165

జీవితమతి వేగముగ నడచుచున్నదా?

అలజడి, వేగిరపాటు, మితిమీరిన విషయ నిరతితో గూడిన ఆధునిక జీవితము, జీవితపు మూలశక్తిని నశింపజేయుచున్నవి. కాని అతి చురుకయిన ఈ హార్మోన్ విటమిను సువర్ణద్రావకము కృషించిన ప్రతివరములోను జీవము పోసి చైతన్యమును తిరిగి ప్రసాదించును. జీవితము నానందమయ మొనర్చును.

ఓంపోనా

నూతన జీవితమునకు

సాక్షిస్టులు:—దాదా అండ్ కో.

ది సిటీ యెంపోరియం, కాకినాడ.

వివరములకు: పో. బా. 250, మద్రాసు.

ఉచితము

ఫ్రెంచి ఆర్టు పిక్చర్లు

వివిధ దృశ్యములలో మోహనాంగుల ఛాయాచిత్రములు. 6 అణాలు పోస్టేజి స్టాంపులు పంపినచో శాంపిల్సు పంపబడును. కేటలాగు ఉచితము.

D. G. SUPPLY CO.,
Dealers in Photo Goods,
Post Box 221, Lahore.

—:జాతక ఫలములు:—

జననతేది జననకాల ఘడియలుగాని యించుమించుగా ప్రస్తుత వయస్సులో 2అర చేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యములు; కళత్ర సుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని 1 సంవత్సరం వరకు మా సవారీ ఫలములకు గాని రు 1—4—0 లు అగును.

ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము. (వయా) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధులకు 8 ఔ॥ రు. 2-8-0
ప్రదరామృతము: స్త్రీల శ్వేత రక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
రత్నసుధ: చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
దివ్యసుధ: గర్భిణీ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
సర్వసుధ: ముష్టియోగము, నరముల బలహీనతకు 60 మా॥ రు. 10-0-0
సర్వామృతము: పొండువు, మధుమేహము మొ॥ వానికి 60 మా॥ రు. 4-0-0
సుధానిధి: దగ్గు, ఆయాసము, తుమలకు 60 మాత్రలు రు. 4-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములను, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేటలాగు ఉచితము.

MENSO
మెన్‌సో ఎంతకాలము నుంచి బహిష్టకాకుండిననుసరే, చక్కపరచును. రూ 2/- లు, లిబర్టీ—సుఖదాయకమైన సంతాన నిగ్రహము. రూ. 2/-
Dr. C. Bhattacharjee H. M. D.
40 యేండ్ల అనుభవము
122, Harish Mukherjee, Road,
Calcutta. Phone—South—2467.

అమ్మకములు

మద్రాసు ఫారెస్టు డిపార్టుమెంటుకు చెందిన షుమారు ఒకడజను గవర్నమెంటు యేనుగులు 1941 సం॥ అక్టోబరు 4వ తేదీన, నీలంబూర్ (దక్షిణ మలబారు) వద్ద బహిరంగయేలములో అమ్మబడును. వివరములకు యీ క్రింది అడ్రసునకు వ్రాయుడు.

"The Conservator of Forests,
Ootacamund Circle, Ootacamund,
Madras Presidency."

బెజవాడలోని శ్రీ గోపాల కృష్ణా రైసుమిల్లు కంపెనీ తాలూకు మార్షలు సన్సు కంపెనీ స్టీం యింజను నెం. 44238 K. Class 16 N.H.P. శిలిండరుబోరు 11, స్ట్రోకు 24 ప్లయిలు డయామిటరు 8 స్పీడు 100 for minute గల యింజను. 1
2. డిటో కంపెనీతాలూకు బ్రిటానియా బాయిలరు Q. V./N. 764 tubes 66 N.H.P. 18 Licence pressure Original 100 గలది 1
పెద్ద యినప్పెట్టి డబులు లాక్సుగలది 1
డిటో సింగిలులాకు గలది 1
ఊడతీసిన డోరియా టిన్నురేకులు.
ది 17-9-41 తేది సాయంకాలము 4 గంటలుల గాయతు సదరు మిల్లువద్ద వేలంద్వారా విక్రయించబడును. షరతులు వేలం పాట కాలమందు తెలుపబడును.

బెజవాడ 7-9-41 } తమ్మనవారాయణమూర్తి శ్రీ గోపాల కృష్ణా రైసు మిల్లు కంపెనీ మేనేజరు.

ఆర్ష రసాయన శాల, ముత్యాల.
ఆయుర్వేదౌషధములకు నిలయం

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలివీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాటలాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ప్రజా విశ్వాసము వల్ల
ఏర్పడినదే 'ఓరియంటల్'
భారతదేశపు అస్యూరన్సు కంపెనీలలో ప్రముఖమైనది
31-12-40 తేదీన అమలులోనున్న పాలసీలు రు. 83 కోట్లకుపైగా
,, నిగులు ... ... రు. 27½ కోట్లకుపైగా
,, సాలీనా ఆదాయం ... రు. 4¾ కోట్లకుపైగా
అత్యంత ఆకర్షణీయమైన మా అస్యూరన్సు విధానాలను తెలిపే పూర్తివివరాలుగల ప్రాస్పెక్టస్ కోసం వ్రాయండి:-బ్రాంచి సెక్రటరీ.
గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
ఓరియంటల్
మదరాసు [లేక] విశాఖపట్నం.
ప్రధాన కార్యస్థానం: బొంబాయి. * ఇండియాలో స్థాపితము: 1874.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు విల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు. ఫోను: 86257.
తిరునివాసపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

అజాక్సు ప్రాడక్ట్సు, లిమిటెడ్.

మ్యాన్యుఫాక్చరర్లు:

- రక్షణప్రదమైన ఉక్కుసామానులు.
- నిప్పుకు, దొంగలకు అలవికాని యినుపపెట్టెలు.
- మిక్కిలి భద్రకరమైనగడులు, తలుపులు.
- బీరువాలు, అలమారలు, సామానులు పెట్టుకొనుటకు స్టోరేజి కప్‌బోర్డులు, రాకులు.
- ఫైలింగు పరికరములు.
- ఇంటికి, ఆఫీసుకు, ఆస్పత్రికి కావలసిన ట్యాబులర్ సామానులు.

తయారుచేయువారు:

నాణ్యమైన మెరుగుకాగితములు.

కోరండం, యెమరీ, గార్నెట్, ప్లింట్ వేపర్లు, గుడ్డ, టేపులు వగైరా.

ఇండియాలో యిటువంటి ఫ్యాక్టరీలలో గొప్పది. ఇందుకుగాను ప్రత్యేకముగా తయారుచేయబడిన క్రొత్త యంత్ర పరికరములు గలది. ఒక అమెరికా ప్రవీణుని పరిశీలనక్రింద పని జరుగుచున్నది. ధరలకు వ్రాసి తెలిసికొనుడు.

(ప్రదర్శనశాల - ఆఫీసు.)
ఇండో యూనియన్ బిల్డింగ్స్,
106, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
(కర్మాగారము: తిరువత్తియూరు.)

మేనేజింగ్ యేజంట్లు:
మురుగప్ప అండ్ సన్సు.

Telegrams: "AJAPRO".
Telephone: 2921.

కావలెను

కాళహస్తి తాలూకా పెరిందేశం గ్రామ పంచాయతీ బోర్డునకు ఒక హైయ్యర్ గ్రేడ్ టీచరు తక్షణమే కావలెను.
డి. వి. శేషారెడ్డి,
14-9-41 పంచాయతీబోర్డు ప్రెసిడెంటు,
పెరిందేశంగ్రామం, కాళహస్తిపోస్టు.

డివిడెండు యిచ్చుచున్న ఒక కంపెనీ తాలూకు షేర్లను విక్రయించుటకు గౌరవము గలవారు కావలెను. నిజముగా తగినవారికి మంచి పురోభివృద్ధికలదు. ప్రతిఫలము యెంతకావలెనో తెలుపుచూ దరఖాస్తులు పంపుకొనుడు. Associated Stores Ltd 3/1 Bankshall St. Calcutta.

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR KASHMIR

కవి-హృదయమూపవలె

నా 'పల్నాటి (నాటలు) అశోక; రామదాసు; మరంగి (కావ్య) పాపులలో! నా క్రొత్త కావ్యమచ్చువేయింపుకు మిఫాటోలో (పంగనామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

వాడుడు ——> డక్కన్ హెయిర్ ఆయిల్

నేను ఆరు సం॥ పైగా, డెక్కన్ హెయిర్ ఆయిల్‌నే వాడితిని. ఇంకొకటి వాడను. అది చలవచేసి, నేదవీర్పునట్టి శ్రేష్ఠమైన తలనూనె. కురులను వృద్ధిచేసి, చుండును పోగొట్టును. అది పరిశుభ్రమైనది. ఇంపుగా నుండును. అందరు ప్రోత్సహింపదగిన మంచి స్వదేశ పరిశ్రమ.
(సం.) యం. మొహమ్మద్. మొహసిన్,
(బి. ఎ., బి. టి., డి. యస్. యం.)
హెడ్మాస్టర్: గవర్నమెంటు హైస్కూలు, దేరా (పంజాబ్.)
మీడీలరులను అడుగుడు.
ఈకంపెనీవారు 3 సీసాలకన్న తక్కువ ఆర్డరునుపంపరు.
4 ఔ॥ సీసా వెల రు 0-14-0 ప్యాకింగు పోస్టేజి అధికం.
THE DECCAN HAIR OIL Co.,
HYDERABAD (Deccan)
మద్రాసులో మూడ్ దొరకును.

ENTERTAINMENTS

తెనాలి శ్రీవేంకటేశ్వర టాకీస్‌లో లీలాచిట్నీస్, అశోక్‌కుమార్ నటించిన బాంబే టాకీస్‌వారి "బంధన్" 17-9-41 నుండి.

కావలెను

కనులాపురం, జమ్మలమడుగు, నందలూరు, లందలిబోర్డు మిడిల్ స్కూలులలో, డ్రిల్లు, డ్రాయింగు కంబైండు మాస్టర్ల పదవులకు రు. 25-2/2-45 స్కేలుపైన 30-9-41 తేదీవరకు దరఖాస్తులు తీసుకొనబడును.

మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సులోని రూలు 13 ప్రకారం యోగ్యతలు కలిగియుండి, యస్. యస్. యల్. సి. పూర్తిచేసి, సైదాపేట వై. యం. సి. ఏ. కాలేజి ఫిజికల్ యెడ్యుకేషనులో ఒకసంవత్సరము ప్రొఫెషనల్ ట్రెయినింగు అయిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. ఈ ఉద్యోగములు ఖాయము కావచ్చును.

(సం) కె. రామసుబ్బయ్య,
ప్రెసిడెంటు,
కడపజిల్లాబోర్డు, కడప.

నోటీసు

మదనపల్లె డి॥ ము॥ కోర్టులో
O. S. 40/41.

వాది:—స్వర్గా బూశన్న.
ప్రతివాదులు:—గఫూర్ సాబు వగైరా.

పై దావాలో 2 వ ప్రతివాది మదార్ సాబు కుమార్డు మియా అబ్దుల్ అజీజ్ విజయనగరం 6 వ ప్రతివాది సదరు మదార్ సాహెబు కుమార్తె బషీరాబీ, పార్శంబరుట్టు, వీకిద్దరికిన్ని మీతండ్రి వ్రాసి రిజస్టరుచేసి యిచ్చియుండె అడుమానపత్రం బాకీ రూ. 300 రాబట్టుకొనుటకుగాను వాని తెచ్చియుండే పై దావాకు మీ ఆన్సరు దాఖలు చేసికొనుటకుగాను 2-10-41 తేది 11 గం. కోర్టువారు వాయిదావేసినారు. గాన మీరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణ తెలుపుకొనకపోయిన మిమ్ములను Exparte చేయబడి డిక్రీ యివ్వబడును.

మదనపల్లి 14-9-41. } A. SESHACHARI, Pleader for Plaintiff

వేంకటరాయశాస్త్రులవారి

ఉపన్యాసములు-విక్రయమునకు సిద్ధం

ఛందస్సు 3 అ. గ్రామ్యభాషాప్రయోగ నిబంధనము అ 6. విమర్శవినోదము అ 6. తిక్కన సోమయాజి విజయము అ 4. విసంధి వివేకము అ 2. భారతాభారతరూపకమర్యాదలు (భరత × షేక్స్పియర్) అ 3. ఆంధ్ర గ్రంథవిమర్శనప్రకారలేశము అ 3. గ్రామ్యదేశ నిరసనము అ 3. వీనిలో చమత్కారము, హాస్యము, పాండిత్యము గలవు.

శ్లేషవినోదము, ఆంధ్రమున స్వరసంధి, యతిప్రాసలు, ఆంధ్రమున కవనకళా పరిణామము-అముద్రితగ్రంథ చింతామణియందలి వ్యాసములు-శాస్త్రులవారు పరిశీలించిన సంస్కృతాంధ్రగ్రంథములు-చిల్లర విషయములు-త్వరలో వెలువడగలవు.

వే. వేం. శాస్త్రి & బ్రదర్స్,
మల్లీశ్వరనడిసందు, మదరాసు.

భగవద్గీత - బైబులు - కొరాను

1028 పుటలు పాకెటైజు రు. 1/8
శ్రీకృష్ణచైతన్యావతారం 520 పు. ,, 1/8
మహాపురుషుల జీవితములు 690 పు. ,, 2/-
3 ఒకేసారి కొనువారికి రు. 3/8 పోస్టేజి వేరు.
వి. వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

ద్వాదశలవణ వైద్యము

12 ఔషధములతో అన్నిరోగములను కుదర్చగల వైద్యవిధానము. ఇందు గల మందులు గర్భిణీస్త్రీలు, పసిపిల్లలు, వృద్ధులు సేవించినను, మోతాదు ఎక్కువ తక్కువ యిచ్చినను ప్రమాదములేదు. అనుపానపథ్యములు లేవు. ప్రతిగృహస్థుని వద్దను, వైద్యునివద్ద నుండతగినది. 2 అణాలు మందుతో 1 నెలదినములు చికిత్సచేయవచ్చును.
పుస్తకము ఖరీదు రు. 1—0—0.
హోమోపతి మెడికల్ హాల్,
కింతాడ కోటపాడు పోస్టు,
విశాఖపట్నంజిల్లా.

మలయచందనం
గనేరియా కుతారం
పథ్యము. చికిత్సకు పనిలేదు. డబ్బీ 2-4-0 అనుపానం చందనతైలం ఔన్సు 3-0-0, ఖర్చులతో 6-0-0
గంధర్వఫార్మసీ-రాజమండ్రి.

ఆరోగ్యము
ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బును మాత్రమే కోరక విమనివారకమైనదియు, క్రిమి సంహారి యైనదియుఅగు సబ్బును కోరుడు. పసిపిల్లల చర్మముపై తలచు పొట్టురేగుచు బాగను కల్గించుచుండును. మార్గోసబ్బు నురుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక సుతిమెత్తని చర్మమునకు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి. ఈ నూనెనుండి తయారైన సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్ M. 1

గంటల పంచాంగం

శ్రీ వృష నం॥ భాద్రపద బ॥ దశమి 1941 నం॥ సెప్టెంబరు 16 మంగళ వారం

మం॥ ద ప 12.31 పునరా 7-42 వర్జ్యం ఉ 6.58 మొ 8-40 కు.

బ॥ ఏకాదశి సెప్టెంబరు 17 బుధవారం

బు॥ ఏ ప 1.0 పుష్య రా 8-42 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

1941 నం॥ సెప్టెంబరు 15-వ తేది సోమవారము

బ్రిటను కర్తవ్యము

సర్ తేజబహదూరు సప్రూగారు చర్చిలు ప్రధానిప్రసంగముపై నొక ప్రకటన జేయుచు, యిప్పటి కైనను బ్రిటిషుప్రభుత్వమువారు భారతదేశమును యికముందు గూడ పరాధీన దేశముగనే సంభావించెదరో, లేక యేవో కొన్ని వాగ్దానములను యెన్నోడొంకతిరుగుళ్లతో జేయుచు వానియందు సర్వమును ఉండియు నుండనట్లు భ్రమింపజేయుచుందురో స్పష్టము జేయవలెనని కోరిరి. చర్చిలుగారు చేసిన ప్రకటనలో సందిగ్ధముగ జెప్పిన దేమియును గాన్పించుట లేదు. భారతదేశము బ్రిటిషు సామ్రాజ్యమున సమాన స్వతంత్ర భాగస్వామిగ నుండవలెననియే వారి కోరిక యనియు, ఆ కోరికను భారతీయులే నెరవేర్చుకొనజాలకున్నారనియు, వారిలో వారు జాతిమతభేదములతో సంఘర్షణములపాలై యేకాశయమును ప్రకటింపజాలనపుడు బాహ్యులు చేయగల మనియు ప్రశ్నించుచున్నారు. అంతేగాక భారతదేశమున బ్రిటనుకు యెన్నో బాధ్యత లున్నవని జెప్పుచున్నారు. స్వదేశ సంస్థానములు, సర్వీసులు రక్షణసమస్య యెన్నైనను గలవు. ఈ కారణములచేతనే బ్రిటను యుద్ధానంతరము భారతదేశమునకు అధినివేశస్వాతంత్ర్యము నైనను యిచ్చెద మని ప్రకటింపజాలకుండి రనియు స్పష్టముగ జెప్పుచుండిరి.

ఈవిధముగ జెప్పుమాట లెటులు నిరర్థకములో, బ్రిటను చేసిన వాగ్దానముల నన్నింటిని యెటుల భంగపరచుచుండెనో, యిప్పటి కైనను సవ్యమగు మార్గముల ననుసరించి బ్రిటను ఇండియాలమధ్య స్నేహము ప్రవర్ధక మగునటుల జేయవలసిన యవసర మెట్టిదో సర్ తేజ బహదూరు సప్రూగారే గాక సర్ జగదీశప్రసాదుగారును 'ట్వంటియత్ సెంచరీ'లో నొక వ్యాసమును వ్రాయుచు బ్రిటను విధ్యుక్తమును స్పష్టముజేసియుండిరి. రాజకీయ ఖైదీల నందరను విడుదలజేసిన యెడల రాజ్యాంగ ప్రతిష్టంభమును అంతరింపజేయుటకు దగిన వాతావరణ మేర్పడునని వారియుద్దేశము. మొన్న కామన్సుచర్చయందును ఒక కార్మికసభ్యుడు అట్టిసూచననే చేసెను. యుద్ధానంతరము వివిధ రాజకీయఖైదీలు దమదమవాంఛితముల ప్రకారము భారతరాజ్యాంగాభివృద్ధి యట్టిసూచనల జేయుటకును నిరోధములేకుండ మధ్యకాలమున రాష్ట్రీయులందు జాతీయప్రభుత్వమును నిర్మించుట యెట్లో ఆలోచించుటయే ప్రస్తుతకర్తవ్య మని సర్ జగదీశప్రసాదుగారి అభిప్రాయము. అందుకే కారాగారములందున్న మంత్రులను ప్రముఖులనందరను విడుదలచేయవలెననియు వారి కోరిక. గాంధిమహాత్ముడు సత్యాగ్రహోద్యమము నుపసంహరింపసపుడు రాజకీయ ఖైదీలను విడుదలజేయగనే తిరిగి కారాగారములకు బోవుప్రయత్నములలో నుండునెడల విడుదలజేసి ప్రయోజన మేమి యను వాదము రావచ్చునని అందుకునువారు సమాధానము జెప్పుచు విడుదల జేసినందువలన ప్రమాదమేమియును లేదనుచున్నారు. ప్రభుత్వమువారు యెట్టి చర్యకైకొనుటకైనను సమర్థులై యున్నారు. అయినను దేశమునందు కాంగ్రెసువిధానమున మార్పు రావలెనను భావము ప్రబలియున్నది. అందెంతవరకు సత్యముగలదో ఎయోజకవర్గము లేవిధముగ నీ సమస్యను వీక్షించుచుండెనో దెలుసుకొనుటకు యిపుడు కారాగారములందున్న మంత్రులును శాసనసభ్యులును విడుదలజేయబడినయెడల కొంతవర కవకాశము గలుగగలదు. కారాగారములందున్నవారిలో నెట్టిమార్పు గల్గినదో చెప్పజాలము. అది యెటులున్నను ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసు నాయకులు సమావేశమై పూర్వాపరముల జర్చించి మార్పు అవసరమేమో నిర్ణయించుట కవకాశము గల్పించుట యుక్తమనుటకు సందియము లేదు.

అయితే మరల యెన్నికలను జరిపినయెడల ప్రతిష్టంభభావములు గల కాంగ్రెసు వాదులే యెన్నుకొనబడెదరే మోయను భయమును అవిశ్వాసమును ప్రకటించిన అమెరీగారు వీరలను విడుదల జేయుటకు గాని మరల వారు రాష్ట్రాధికారములను వహించుటకు గాని అంగీకరింతురను నమ్మకము గాన్పించుట లేదు. కాంగ్రెసు అధికారమున నున్నపుడు గవర్నరు లెన్నడును అల్పసంఖ్యాకరక్షణకై తమ యసాధారణాధికారముల నుపయోగింప నవసరము గలుగ లేదనియు, ముస్లిముల కపచారము గల్గెనను నాక్షేపణ నిరాధారమైన దనియు ప్రభుత్వమువారు గ్రహించునెడల నట్టి సందేహములకవసరమే యగును. నిజముగా ప్రస్తుత మేర్పడిన ప్రతిష్టంభము పోవలెనను భావమే బ్రిటిషు ప్రభుత్వమున కున్నయెడల వెంటనే రాజకీయ ఖైదీలను విడుదల జేసి, భారతభవిష్యత్తును గురించి స్పష్టముగ నొక ప్రకటన జేయుచు రాష్ట్రములందును, కేంద్రమునందును జాతీయప్రభుత్వము లేర్పడుటకు దోడ్పడవలెను. బ్రిటను అప్పుడే తన కర్తవ్యమును నెరవేర్చిన దగును.

మోటారు పరిశ్రమ

ఈ దేశమున మోటారు పరిశ్రమనుస్థాపించుటకు సౌకర్యము ను నిరాకరించుటలో ప్రభుత్వవైఖరి సమర్థించుచు, భారతమంత్రి అమెరీగారు కామన్సుసభయం దొసగిన సమాధానము, ఒకక్షణమైనను పరిశీలనకు నిలువజాలదు. ప్రస్తుత మీ దేశమున మోటారు పరిశ్రమను నెలకొల్పుట, యుద్ధావసరముల నస్లయిలకు భంగకరమని అతడు సూచించెను. కాని, ఇతర అధినివేశములయందును, బ్రిటను నందును మాత్రము ప్రభుత్వము లటుల తలంచుట లేదు. ఆస్ట్రేలియా ప్రభుత్వము యుద్ధారంభముననే మోటారు పరిశ్రమను నెలకొల్పెను. నేడు తమ సైన్యములకు గావలసిన మోటారు బండ్లను మాత్రమే గాక, బ్రిటిషు సామ్రాజ్య సైన్యములకు గూడ సప్లయి చేయుచున్నవి. ఆధునిక యుద్ధములయందు మోటారు శకటములు, సైన్యమునకు ప్రధానమగు ఉపాంగము. అవి లేనిచో, విజయము సాధించుకొనగల్గుట అసంభవము. భారతప్రభుత్వమువారు గత మూడువత్సరములలో సైనికశాఖకు 60 వేల మోటారుబండ్లను కొనవలసివచ్చెను. వీనికొరకు ప్రభుత్వమువారు విదేశీయకంపెనీలకు రు 24 కోట్లను వెచ్చించిరి. ఇవిగాక, ప్రభుత్వమువారు సైనికశాఖలో లోటులభర్తీచేయుటకు ఇకమీద సాలీనా 6000 మోటారు బండ్లను కొనవలసియున్నది. ఈ దేశమునసే మోటారుపరిశ్రమయున్నచో, సైనికశాఖకు కావలసిన మోటారుబండ్లు సులభముగ లభించెడివి. అట్టి పరిశ్రమ, యుద్ధనిర్వహణమునకు అవసరమైనదిగాదనుటకంటె సాహసముండదు. అది యుద్ధపరిశ్రమ గాని యెడల ఆస్ట్రేలియాప్రభుత్వము లక్షలకొలది విరాళమునొసగి ఈసమయమున నేల ప్రోత్సహించియుండును? ఆస్ట్రేలియాకు మోటారు నిర్మాణము యుద్ధపరిశ్రమ యగునో భారతదేశమునకు మాత్ర మేల గాదు?

యుద్ధానంతరము భారతదేశమున నీ పరిశ్రమను నెలకొల్పుకొనుటకు తమ కాక్షేపణ లేదని అమెరీగారు నుడివిరి. కాని, అది ఇంచుమించు అసంభవమని అమెరీగారికి దెలియని విషయముగాదు. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటనులయందు ప్రస్తుతము యుద్ధసామగ్రిని నిర్మించుచున్న యంత్రాలయములలో చాలభాగము, యుద్ధముముగియనే మోటారు బండ్ల పరిశ్రమలుగ మారి, తమ సరకుల అతిచవుకగ నీదేశమున దిగుమతిచేసి ముంచియెత్త గలవు. విస్తార మగు రక్షణసుంకములు లేకుండ, ఈ దేశమున, అపుడు క్రొత్తగ నెలకొల్పబడు మోటారుపరిశ్రమ విదేశీయ పోటీకి నిలువజాలదు. ఇపుడగునో, యుద్ధపరిస్థితులచే విదేశములనుండి పోటీ లేదు. రెండు మూడు వత్సరములిటులనే యుండును. ఈలోగా, నీ పరిశ్రమ నిలద్రొక్కుకొనగల్గును. ఇట్టి సందర్భములలో మోటారు పరిశ్రమను నెలకొల్పుకొనుటకు ప్రభుత్వమువారు సౌకర్యముల నిరాకరించుటవలన, ముందెన్నడును గూడ, నీ పరిశ్రమను నెలకొల్పుకొనుటకు వీలు లేకుండ చేసిరి.

భారత పారిశ్రామికాభివృద్ధి యెడల బ్రిటిషు ప్రభుత్వమువారిట్టి విపరీతవైఖరి నవలంబించుటకు, కర్నలు జోషియా వెడ్జివుడ్‌గారు నుడివినటుల "సంగ్రామానంతరము భారత పరిశమలు బ్రిటిషు పరిశమలతో పోటీ జేయునను భయమే కారణ మ"ని తలంపవలసియున్నది. ఈ దేశమున లక్షలకొలది ప్రజలగు కార్మికు లున్నను ఒక్క మోటారు యింజనునైన తయారు చేయించు ప్రయత్న మెచ్చటను లేదు. వెడ్జివుడ్డుగారు నుడివినటుల హిట్లరు ఐరోపాఖండదేశము లన్నిటి యందును తనకు కావలసిన యంత్రసామగ్రిని తయారు చేయించుకొనుచున్నాడు. భారతదేశమున "అంతకంటె అనేకరెట్లు ప్రజాబలమున్నను అట్టి సహాయ మొనర్చుటకు భారతీయుల కవకాశ మొసగుట లేదు." స్వార్థదృష్టితో చూచినను, బ్రిటిషు నాయకులు ఇట్టి విధానమునకు పశ్చాత్తాపపడవలసి యుండును.

రష్యా-ఫిన్లాండు ప్రత్యేక సంధిసూచనలు?

కరీలియను భూసంధివద్దనున్న ఫిన్లండు సేనలు రప్పింపబడెను

రష్యాపై ఫిన్లండు ఆరోపణలు

ఆత్మరక్షణకై ఫిన్లండు యుద్ధముచేయుచున్నదని ఫిన్లాండుమంత్రి ప్రకటన

స్టాకహోం, సెప్టెంబరు 15:—

ఫిన్లండుసేనలు కరీలియను భూసంధివద్దనుండి ఫిన్లండుప్రభుత్వముచే తిరిగి వెనుకకు రప్పింపబడెనని ఫిన్లండు ముఖ్యపట్టణమగు హెల్సింకీయందు వదంతి ప్రబలియున్నదని స్వీడనుదేశానికి వార్త వచ్చెను.

కాని, రష్యాతో ప్రత్యేకంగా సంధిచేసికొనవలెననే అభిప్రాయం తమకు లేదని ఫిన్లండుప్రముఖులు చెప్పుచున్నారు. రష్యాలో ఇంతకంటె ఎక్కువగా ఇంకను ఫిన్లండు సేనలు చొరబడి రష్యాపై యుద్ధం సాగించుట తమకిష్టములేదని ఫిన్లండుప్రజలు అనుచున్నారు.

ఫిన్లండు రాజ్యమును కట్టుదిట్టము చేసికొనుటయే తమ కర్తవ్యమనిరి. అందుకొరకై జర్మనీతో విరోధం కల్పించుకొనజాలమనిరి. కనుక రష్యా- జర్మనీ యుద్ధంలో విశేష ప్రమేయం కల్పించుకొనకుండా, జరుగుచున్న యుద్ధములో ఫిన్లండుకూడా ఒకక్షీణదారుగా మాత్రముండును.

ఫిన్లండు సర్వసేనానియందు ఫీల్డుమార్షలు మానర్‌హీంగారు ఇటీవల రష్యను యుద్ధరంగమునకు వెళ్లియుండిరి. కాని తమ సేనలు ఇకముందు ఏ ప్రదేశముమీదకు దండెత్తవలెనో ముందు మాచుకోవలసిన లక్ష్యములేవో వెల్లడించియుండలేదు.

కేవలం కాకతాళీయంగా జర్మనీయున్న ఫిన్లండున్ను ఒక్కటే యుద్ధరంగంలో ఏకముఖంగా పోరాడవలసిన వైనది రష్యాలో ఫిన్లండు ప్రత్యేకంగా సంధిచేసికొనుటకు ఫిన్లండు రాయబారమును రష్యాతో సాగించినదనే మాట అబద్ధముకాని, ఫిన్లండు ప్రజలందరును శాంతికావలెనని కోరుచున్నారు. ఆమాట నిజం. మేము యీ యుద్ధంలో విధిలేక బలాత్కరింపబడినవారమై దిగవలసి వచ్చింది. ఫిన్లండు స్వల్పయిన రాజ్యభాగము తిరిగి ఫిన్లండుకు చేరినది. ప్రాతసరిహద్దులుతిరిగి ఫిన్లండుకు ఏర్పడినవిగనుక ఇంతవరకు సైనికబలంతో వ్యవహరించినాము. ఇకముందు రాజకీయ తంత్రములతోనే మారాజ్యరక్షణ వ్యవహారములను మేము చూచుకొనుచుందుము.

రష్యాతో బలాబలములను పరీక్షించుకోవలెననే సంకల్పం ఫిన్లండుకు లేదు.

ఫిన్లండుయొక్క లక్ష్యములను ఆశయములను ఫిన్లండు పార్లమెంటు నిర్వహించవలయునని కోరుచు పత్రికలలో వ్రాయబడెను. కాని ఒకమూల యుద్ధముజరుగుచుండగా ఫిన్లాండు ప్రభుత్వం అట్టి పనినిచేయజాలదు. కాని, మేము ఇంతటితో ఆగిపోవుచున్నామో, ఇంకను ముందుకు చొచ్చుకొనివచ్చుచున్నామో రష్యా ప్రభుత్వమే గ్రహించుకోవలెను. ఫిన్లండుయొక్క లక్ష్యములను వెల్లడించిన యెడల శత్రువునకు ఆయుధపట్టువంటి రహస్యమును అందిచ్చినట్లగును.

మాయుద్ధలక్ష్యము ఇంతవరకును వల్లడించుచునేయుంటిమి.

అయినోపా మహాసంగ్రామంలో మేము కత్తికట్టి చేరవలెననే సంకల్పంతో పోరాడుటలేదు. మేము గోల్పోయిన రాజ్యాన్ని మేము తిరిగి రాబట్టుకొని రక్షించుకొనడమే మాసంకల్పము. ఈ సంకల్పముతోనే మేము పోరాటములోనికి దిగినామనే విషయములో మాకు జర్మనీకి అభిప్రాయభేదంలేదు. చాలవరకు ఫిన్లండుకు రావలసిన రాజ్యభాగం రాబట్టుకోబడినది. కాని రష్యాకు ఫిన్లండుకు మధ్యనున్న పెద్ద సరిహద్దు కట్టుదిట్టముగా భద్రంగాలేదు. కనుక సైనికబలంతో దానిని కట్టుదిట్టం చేసికోవలసిన అగత్యం ఉన్నది.

సంధిసభలో అంత్యనిర్ణయం

యుద్ధానంతరం జరుగవలసిన సంధిసభలో ఫిన్లండు సరిహద్దు నిర్ణయింపబడవలెను. ఈ యుద్ధములో ఫిన్లండు ప్రజలు తమకు విధాయకమైనంతవరకు తమ ధర్మమును నెరవేర్చెదరు. కాని యీ యుద్ధం సాధ్యమైనంతత్వరలో ముగియవలెననే ఫిన్లండు కోరుచున్నది.

శాంతి ఏర్పడినతోడనే ఫిన్లండు రాజ్యముయొక్క అభ్యుదయమునకై పూనుకోవలసిన కార్యక్రమమును మారదృష్టియందున్నది. త్వరలోనే యీ పనికి పూనుకోగలమని నమ్ముచున్నాము: అప్పుడు ఫిన్లండు ప్రజలు కిల్బిషరహితులై తమ నిత్యకృత్యవ్యవహారములను తాము చూచుకోగలరు.

జర్మను సేనలతో ఫిన్లండు సేనలు పోరాడవు

లండన్, సెప్టెంబర్ 15:—

కరీలియను భూసంధివద్దనుండి ఫిన్లండు సేనలను మార్షలు మానర్‌హీంగారు తొలగించియుండిరి. లెనిన్‌గ్రాడు రంగములో నుండి లడోగా సరస్సుకు ఉత్తరముగానున్న ఒక ప్రాంతమునకు తొలగించిరి. దీనిని బట్టిచూడగా లెనిన్‌గ్రాడుపై జర్మనులు సాగించుచున్న దండయాత్రలో ఫిన్లండు సేనలు పాల్గొనదలచుటలేదని వ్యక్తమగుచున్నది. ఫిన్లండురాజ్యపునఃప్రతిష్ఠాపన విషయములో జర్మనీ ఆతురతగాని శ్రద్ధగాని వహించుటలేదని లండన్‌లో తలంచుచున్నారు. రష్యాయుద్ధములో జర్మనీ భరించవలసినభారం వీలైనంతవరకు ఫిన్లండు నెత్తిమీదపెట్టి ఫిన్లండు చేత తనకొరకై యుద్ధం చేయించవలెననియే జర్మనీ కోరుచున్నది. మానర్‌హీంసేనాని తన ఫిన్లండు సేనలకు లెనిన్‌గ్రాడురంగంనుండి తొలగించిన మాటనిజమే అయితే, ఫిన్లండు ప్రజలు యీ యుద్ధములో ఇకప్రవేశించి ప్రాణత్యాగం చేయనక్కరలేదనియే ఫిన్లండు శిక్షయించినట్లు తేటపడుచున్నది.

రష్యాలోని కరీలియా జయించవలెని ఫిన్లండుకోరిక

బెర్లిన్, సెప్టెంబరు 14:—

రష్యారాజ్యంలో చేసినట్టియు ఫిన్లండు సరిహద్దులలో నున్నట్టియు కరీలియా ప్రాంతమును కూడా జయించి ఫిన్లండులో చేర్పించెదనని మానర్‌హీంసేనాని వాగ్దానం చేసినట్లు తెలియుచున్నది. ఫిన్లండుసేనలు విశేషంగా పెట్రోసావోస్కు వైపుకు పోవుచున్నవి. ఇది లడోగాసరస్సుకు, బలీగాసరస్సుకు మధ్యగానున్నది. ఇది లెనిన్‌గ్రాడుకు యీశాన్యంగా 150 మైళ్ల దూరంలోవున్నది. పూర్వపు అసలు ఫిన్లండుసరిహద్దునకు 75 మైళ్లు ఆగ్నేయముగా వున్నది.

హెల్సింకీనుండి వచ్చిన వార్తలనుబట్టి లెనిన్‌గ్రాడు - మూర్మాంస్కు రైలు మార్గాన్ని ఫిన్లండుసేనలు ఛేదించినవి.

స్విర్‌నదిని తాకుచున్నచోట ఆ రైలు మార్గాన్ని ఛేదించిరి. స్విర్‌నదీతీరము వెంట కొన్నిప్రదేశాలను ఫిన్లండుసేనలు ఆక్రమించినవి. ఆ నదీతీరమునంతను ఆక్రమించుటకు యత్నించుచున్నవి. ఫిన్లండుఉత్తరప్రాంతంలో సల్లాప్రాంతమునకు కొత్త జర్మనుసేనలు ఫిన్లండుసేనలు చేరినవి. తెల్లసముద్రమువద్దనున్న కందలక్షప్రాంతమును జయించుటకు పోరాటం సాగింపబడినది.

"ఇంకను ఉత్తరంగాఉన్న ఫిషర్స్‌ద్వీపకల్పములోనుండి రష్యనులను తరిమివేయుటకు పెసామోకు యీశాన్యదిశనుండి జర్మనులు దండయాత్ర సాగించిరి. రష్యను యుద్ధనౌకలు చాలా సమర్థంగా ఎదిరించి పోరాడుచున్నవి.

ఫిన్లండు ప్రభుత్వ ప్రకటనపత్రము

వాషింగటన్, సెప్టెంబరు 15:—

రష్యాతో ఫిన్లండు యుద్ధము చేయుటకు గల కారణములను వివరించుచు రష్యా ప్రభుత్వ మొకనీలశ్వేత పత్రమును ప్రకటించెను. 12-3-40 తేదీవరకు ఫిన్లండు రష్యాకు మధ్య ఏర్పడియుండిన వ్యవహార సందర్భ పరిస్థితులు, ఆపత్రములో వివరింపబడెను. అమెరికాలోనున్న ఫిన్లండు రాయబారియగు ప్రొకోపు గారు దానిని వెల్లడించిరి.

"రష్యాతో ఫిన్లండు సంధిచేసికొన్న పిమ్మట గడచిన 15 మాసములలోను ఫిన్లండు యొక్క స్వాతంత్ర్యమును భగ్నముచేయుటకు రష్యా ప్రయత్నించెను. రష్యా-జర్మనీ యుద్ధము ప్రారంభమగుటతో ఇది ప్రారంభమయ్యెను అని ఆశ్వేతపత్రములో కలదు.

ఈ శ్వేతపత్రమునకు ప్రొకోపుగారు వ్రాసిన పీఠికలో ఇట్లు వ్రాసిరి.

ఫిన్లండు నాశనము చేయబడేస్థితి సంభవించెను. రష్యనుల ఆక్రమణౌద్ధత్య దండయాత్ర మూలంగా ఫిన్లండువిధిలేక పోరాటములోనికి దిగవలసివచ్చెను. ఈ పోరాటములో జర్మనులొక్కటే ఫిన్లండుకు తోడ్పడిరి. ఫిన్లండు తన స్వాతంత్ర్యంకోసం, తన దేశరక్షణకోసం ప్రపంచంలో నిలిచియుండటం కోసం పోరాడుచున్నది.

ఫిన్లండుకున్న అమెరికాకున్న సామరస్యం ఎప్పుడూ ఉంటూనేఉన్నది. ఈ సామరస్యమును పెంపొందించుటకు యీ శ్వేతపత్రము తోడ్పడగలదని ఆశించుచున్నాము.

శ్వేతపత్రములోని వివరములు

రష్యా-జర్మనీ యుద్ధము ప్రకటింపబడిన 2 గంటలకు రష్యనులు ఫిన్లండుపై బాంబులు వేసి ఫిరంగులను కాల్చుట సాగించిరి. రష్యా యీ ప్రకారంగా దండయాత్ర సాగించిన కొంతకాలమునకు అనగా జూను 25 తేదిని ఫిన్లండు తన సేనలను స్వదేశరక్షణకై రణరంగమునకు పంపుటకనిశ్చయించెను. కాబట్టి యుద్ధము ఫిన్లండు ఉపక్రమించలేదు. ఆత్మరక్షణకై పోరాడవలసినదయ్యెను. గత్యంతరం లేకపోయెను.

రష్యను సేనలను ఫిన్లండు గుండా పోనియవలసినదని ఫిన్లండును రష్యాకోరెను. ఒక రహస్యపు ఒడంబడికపత్రమును వ్రాసి ఫినండును అందుకు బలాత్కరించెను. అటు మిమ్మటనే జర్మనుసేనలను ఫిన్లండుద్వారా పోనిచ్చుటకు ఫిన్లండు అనుమతించెను.

ఫిన్లండు ప్రభుత్వానికి ద్రోహంచేయుటకై ఫిన్లండులో ఏర్పడిన ఒకకుట్రసంఘమునకు రష్యా చేయూతనిచ్చెను. ఫిన్లండులోనున్న రాయబారుల ద్వారా చేయూతనిచ్చెను.

ఫిన్లండు ప్రెసిడెంటు ఎన్నికలు జరిగి సప్పాను ఆ యెన్నికలలో రష్యా జోక్యము కలుగజేసికొనుటకు ప్రయత్నించింది.

ఫిన్లండుకు రష్యకు మధ్య నిర్ణయింపబడిన సరిహద్దుల మూలంగా ఫిన్లండుయొక్క స్వదేశరక్షణావకాశములు తగ్గింపబడినవి. ఫిన్లండు మీదకు రష్యా సులభంగా దండెత్తుటకు వీలుగా ఆ సరిహద్దులు నిర్ణయింపబడెను. రష్యాతో ఫిన్లండుచేసికొన్న సంధిపత్రములో నిర్ణయింపబడిన తేదికంటె ముమ్మందుగానే రష్యనుసేనలు ఫిన్లండు రాజ్యభాగములను ఆక్రమించెను. ఆసంధిమరతుల ప్రకారం ఆక్రమింతములలో రష్యాకు చెందవక్కరలేని ఆస్తిని సాధ్యమైనంతవరకు తీసికొనిపోవుటకు ఫిన్లండు ప్రజలకు అవకాశము నివ్వలేదు.

ఫిన్లండుకు వారు నిర్ణయించిన సరిహద్దులను కూడా 109 ప్రాంతాలలో వారే ఉల్లంఘించి అతిక్రమించిరి. రష్యనుసేనలు రష్యను విమానాలు యీ విధంగా హద్దులను దాటెను.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

"బ్రిటిషు ప్రభుత్వం యుగోస్లావియాపై సంతోషపూర్వకంగా దెన్నయినే యిస్తానన్నదో (ఆస్వాతంత్ర్యాన్ని) 'బ్రిటిషు సామ్రాజ్యానికి ఆధిపత్యం లాంటిదైన' భారతదేశానికి యివ్వనంటున్నది. భారత సమస్యను గురించి చర్చిలుగారికి బోలెడంత అపఖ్యాతి పేరుకు పోయివుంది. ఇండియా చట్టాన్ని ధ్వంసం చెయ్యటానికి కంకణాలుకట్టిన టోరీ ప్రముఖులకు ప్రముఖుడీతడు. బి నా, గ తాన్ని ఛేదించి త్రికరణశుద్ధిగా నేటి వాస్తవిక పరిస్థితులకనుగుణ్యంగా వర్తించగల గొప్ప శక్తిగల వాడు. భారత స్వపరిపాలనా సమస్య విషయంలో మనం న్యాయానికి జోదార్యంతోడు చేసి కృషి సలపవలసిన సమయమిదే. అట్లా చేయకపోతే అట్లాంటికి ఛార్టరు కోల్లు కొలది ప్రజలకు బూటకంగా వుండక తప్పదు."

* * *

పైవిధంగా ఇంగ్లండులోని న్యూస్‌క్రానికల్ పత్రిక వ్రాసింది. చర్చిల్ మహామంత్రికి ఒక్క సుగుణంవుంది. కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడే స్వభావం కలవాడని ఆతని రాచకీయ జీవితాన్ని పరికించే వారందరూ వొప్పుకోవలసిన విషయమే. కాని, అతనిలో వాస్తవికదృష్టికంటే మోఅనిసం దేహించవలసి వస్తుంది. చిన్నవాడు తాను సామాన్య సైనికాధికారిగా వుండగా ఇండియా ఏస్థితిలో వుండెనో నేటికీ అదేస్థితిలోవున్నట్టు చర్చిల్ మంత్రి యొక్క అభిప్రాయమై వుండాలి. లేకపోతే యేమరాష్ట్రాల్లో ప్రభుత్వాలు స్తంభించినా, వేలకొలది భారతనాయకులు జైళ్లలో కుందుతున్నా, యుద్ధం భారతదేశాన్ని నలువైపులా చుట్టుముట్టుతున్నా సుపీలి సడలిచకుండా వుంటాడా?

* * *

భారతదృష్టితో చూస్తే ఇట్లాటి అష్టపది 'న్యూస్‌క్రానికల్' పత్రికరాసినట్లు కేవలం బూటకంగా తోచకమానదు. ప్రపంచంలో ఐదోవంతు జనాభాకు స్వతస్సిద్ధమైన స్వపరిపాలనాధికారాన్ని వాగ్దానం చేయని ఆశార్టరు నాటకమూ కాక బూటకమూ కాక మరేమవుతుంది? బ్రిటిషుపత్రికయైన న్యూస్‌క్రానికలుకే అట్లాంటికి ఛార్టరును గురించి ఇలాంటి అనుమానం వుంటే మద్రాసు రాడికల్ పార్టీ నాయకులు ఏ. కె. పిళ్లెగారు ఈఛార్టరువల్ల భారతదేశానికేగాదు మూడులోకాలకూ ముక్తికలగబోతుందనటం వింతగా లేదూ.?

* * *

"నా చిన్నతనంలో కాస్త చదవనూ, రాయనూ నేను నేర్చుకుంటూన్న స్థితిలో ప్రతిరోజూ పత్రికల్లో 'అమెరికాలో సివిల్ వార్' అనే శీర్షికకింద రోజూ ప్రచురించబడే వార్తలను చదువుతుండేవాణ్ణి. నేను పెద్దవాణ్ణయితరవాత సివిల్ వార్‌వల్ల అమెరికాలో నల్లవారి బానిసత్వం నశించిపోయిందని చెప్పారు. అప్పటినుంచీ, నాకు సాధ్యమైనంతవరకు తెల్లవారియొక్క బానిసత్వాన్ని యావుమాపటానికి సాధ్యమైనంత పరకు నా జీవితం ధారపోయటానికి నిశ్చయం చేసుకున్నాను.... నల్లజాతి బానిసత్వాన్ని నాశనం చెయ్యటంలో ఏ విధంగా నైతే మీరు చెయి చేసుకున్నారో ఆ విధంగానే తెల్లజాతుల బానిసత్వాన్ని తొలిగించటానికూడా పూనుకుంటారని నమ్ముతున్నాను."

* * *

సుప్రసిద్ధ కవిశేఖరుడు జార్జి బెర్నార్డు షా గారు 'మేజరు బార్బరా' అనే తన నీలిం నాటకంయొక్క ప్రస్తావనలో అమెరికా దేశీయులను వుద్దేశించి వ్రాసిన ముక్కలు ఈపైమాటలు. బెర్నార్డుషా గారి కిష్టుడు యెనథెఆయ దేంద్లు. స్వతంత్ర భావాలకు పేరుదినవాడు బెర్నార్డుషా. కాబట్టి ఆతనిమాటలు సులభంగా తోసివేయతగినవి కావు అమెరికాలో నీగ్రో బానిసత్వం సివిల్‌వార్‌తో పోయినప్పటికి నేటివరకూ రంగుభేదం అమెరికనులు పాటిస్తూనే వచ్చారని యుద్ధపరిశ్రమల సందర్భంలో అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడే బయటపెట్టవలసివచ్చింది.

* * *

ఇక బ్రిటిషువారి సంగతి అడుగుతారా? అమెరికాకు నీగ్రోలుంటే బ్రిటిషువారికి భారతీయులు లేరూ? రాచకీయంగా గాని, నైతికంగా గాని నలభైకోట్ల భారతీయులు బ్రిటిషువారికి బానిసలుగాక మరేమౌతారు? నల్లబానిసత్వాన్ని, తెల్లబానిసత్వాన్ని నాశనం చెయ్యదలుచుకున్న ఆంగ్లేయులూ, అమెరికనులూ గౌరవర్ణపు బానిసత్వంమాత్రం ఆచంద్రార్కంగా వుండిపోవాలంటారా?

* * *

యం. హెచ్. గజ్దార్ గారు కరాచీ మేయరు. సింధురాష్ట్రీ ముస్లింనాయకుల్లో వొకరేకాటమే కాక, సింధురాష్ట్రీ ముస్లిం లీగుకు అధ్యక్షులు కూడా. వీరీమధ్య మద్రాసుకు వచ్చివెళ్లారు. మద్రాసులో ముస్లిం నాయకులు చాలామందితో సంభాషణలు జరిపారు. ఇచ్చటి ముస్లిం లీగు నాయకుడైన అబ్దుల్ హమీద్ ఖాను గారితో కూడా సంప్రదించారట. మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గంవారు ముస్లిం మైనారిటీలయెడ చాలా న్యాయంగానూ, నిష్పక్షపాతంతోనూ ప్రవర్తించారనీ, మాజీ కాంగ్రెసు ప్రధాని రాజాజీ అతి చాకచక్యంతో, క్రమం తప్పకుండా శాస్త్రీయంగా పరిపాలనను సాగించారనీ ముస్లిం నాయకులందరూ అంగీకరించారని గజ్దార్ గారు ప్రకటిస్తున్నారు.

* * *

అంతేకాదు. "రాజగోపాలాచారిగారి వంటి కీర్తి, సామర్థ్యాలు కలిగిన కాంగ్రెసు నాయకులెవరైనా సాంఘిక పరిష్కారంకోసం పూనుకుంటేట్టయితే ముస్లింలీగువారు పెడముఖంపెట్టరు. అనిరకాలంలోనే వుభయులనూ మన ఏకైక లక్ష్యమైన స్వతంత్రతంకోసం పోరుసల్పుతాము. ప్రస్తుతస్థితిలో ఇతకంటె గౌరవాస్పదమైన విధానం నాకు తోచటంలేదు. బ్రిటిషువారు తమ అధికారాన్ని వదలుకోటానికి సనేమిరా అంటున్న యీస్థితిలో మరీన్ని" అన్నారు.

* * *

రాజగోపాలాచారిగారే ముస్లింలీగునాయకుడైన క్వయిడే-ఆజాం మహమ్మదాలీజిన్నా సాహెబుగారిని భారత జాతీయ ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా చేస్తామని అనలేదా? జిన్నా సాహెబుగారు "మలబారు కొండ" మీదినుంచి దిగివచ్చారా మరికి? భారతదేశాన్ని రెండు తుండెలుగా ఖండిస్తాననిగదా జిన్నా సాహెబుగారు పట్టుపట్టింది? ఐనా, అప్పటికీ యిప్పటికీ జిన్నాగారిలో మార్పేమన్నా వచ్చిందేమో గజ్దార్ గారి లాంటి ముస్లిం ప్రముఖులు పైట పెట్టితే బాగుంటుంది.

లెనిన్‌గ్రాడు పరిసరములలో మహాభీకరయుద్ధము

రష్యాసివిల్‌గార్డులు జర్మనులను వెనుకకు తరిమివేయుట

జర్మనుసేనాధిపతి రష్యాలో మరణించుట

రష్యాజలవిమానములు జర్మనుటాంకులకు అపారనష్టము కలిగించుట

మాస్కో, సెప్టెంబరు 14:—

సెప్టెంబరు 13 తారీఖురాత్రి మనసేనలు యుద్ధరంగమునందంతట శత్రువుతో పోరాడుచుండిరి అని రష్యాసైనికాధికారుల ప్రకటనము తెలుపుచున్నది.

లెనిన్‌గ్రాడు ద్వారప్రదేశములవద్ద బాల్టిక్‌నౌకాదళముయొక్క జలవిమానములు జర్మనుటాంకుదళములకు అపారమగు నష్టము కలిగించుచున్నట్లు ప్రకటనయొక్క అనుబంధములో కలదు.

జర్మనుసేనాపతి మరణము

బర్లిన్, సెప్టెంబరు 14:—

లెనిన్‌గ్రాడును చుట్టుముట్టు ప్రయత్నములు అప్రతిహతముగా కొనసాగుచున్నవని జర్మనుసైనికాధికారుల ప్రకటన మొకటి తెలుపుచున్నది. తూర్పురంగమునందు సేనాధిపతిగానుండిన జనరల్ వాన్‌పోబర్టు శుక్రవారము మరణించినట్లు ప్రకటనలో కలదు.

లెనిన్‌గ్రాడుపరిసరముల భీకరయుద్ధము

మాస్కో, సెప్టెంబరు 14:—

రాత్రింబవళ్లు ఫిరంగియుద్ధములు ఎడతెగకుండ జరుగుచుండుటచే లెనిన్‌గ్రాడు వెలుపల యుద్ధరంగమంతయు నరకముగా మారిపోయినది. నగరమువెలుపల రష్యనులు జర్మనులమీదను, జర్మనులు రష్యనుల మీదను ఫిరంగులు, గొప్ప పేలుడువస్తువులు నుపయోగించుకొనుచున్నారు. ప్రపంచచరిత్రలో నిదివరకెన్నడును కనినిని యెరుగని ఈ మహాభీకర యుద్ధములో మూడువారములనుండియూ సోవియటు సివిల్‌గార్డులు రష్యా సైన్యములతో భుజములు కలిపి పోరాడుచున్నారు. యుద్ధరంగము నందొక ప్రాంతమును రక్షించుచున్న సివిల్‌గార్డులు సున్నీలతో జర్మనుల నెట్లు వెనుకకు తరిమివేసిరో నేడు ఆదివారము) ప్రవాదా పత్రికలో ప్రచురింపబడిన వార్తవలన తెలియుచున్నది. జర్మనులు "టి" అను నదివరకు వచ్చి చాల పల్లెటూళ్లను ఆక్రమించి యుండిరి. ఈ జర్మను సేనలను పారద్రోలవలసినదిగా సివిల్‌గార్డులకు ఉత్తరువులు గావింపబడెను. సోవియటు ఫిరంగులు భీకరముగా పనిచేసి శత్రువుల గొప్ప ఫిరంగులను పాడుచేసిన తరువాత రష్యనులు ముందుకు దూకిరి. జర్మనులును మరఫిరంగులతో రష్యనులను ప్రతిఘటించిరి. రష్యాసైనికులు బురదనేలమీద ప్రాకులాడవలసినవారైరి. ఇటులేవారు జర్మనుసేనలున్న ప్రదేశమువద్దకు వెళ్లి సున్నీలతో జర్మనుల నెదుర్కొని భీకరముగా పోరిరి. శత్రువులోక ముడిచి పారిపోయెను. 'జె' 'ఎస్' అను గ్రామములు తిరిగి రష్యనుల వశమయ్యెను.

అంతట సివిల్‌గార్డులు జర్మను ఫిరంగుల నెంతమాత్రమును లెక్కచేయకుండ నది దాటి 'పి' అను గ్రామముమీదికి వెళ్లి, శత్రువును పారద్రోలి, గ్రామమును వశపరుచుకొనిరి. జర్మనులు నిరంతరముగా ఫిరంగులు కాల్చుచున్నను రష్యా సివిల్‌గార్డులు లెక్కజేయక నిశ్చలముగానిలిచి, తాము పట్టుకొన్న గ్రామము తిరిగి శత్రువుల చేతిలో బడకుండచేసిరి. ఈ గ్రామములో వారికి చాల యుద్ధసామగ్రి దొరికెను. 24 గంటలలో జర్మనులు ఈగ్రామముపై 6 సార్లు ఫిరంగులు కాల్చిరి. రెండుసార్లు జర్మన్ విమానములు మూకలుగా వచ్చి దాడులుగావించి వందలకొలది బాంబులువేసెను. ఎనను ధైర్య సాహసములకు పేరొందిన రష్యా సివిల్‌గార్డులు ఓర్పుకొని జర్మనులపై మరలదూకి, వారిని పారద్రోలి గ్రామమును నిష్కంటకముగావించిరి.

ఒడెస్సారంగమున శత్రువుకు అపారనష్టము

20 వేల రుమేనియనులు చచ్చిపోవుట

సెప్టెంబర్ 1 తారీఖు నుండి 10 తారీఖు వరకు ఒడెస్సావెలుపల 20 వేల రుమేనియన్లు చంపబడిరి. ఒడెస్సాను రక్షించుచున్న సైనికులు, సువ్రసిద్ధ నావికులు, నల్లసముద్ర నౌకాదళమునకు చెందినవారు కలిసి శత్రువుకింత నష్టము కలుగజేసిరి. అని సోవియటునౌకాదళము యొక్క పత్రికలో సంపాదకీయ వ్యాసము తెలుపుచున్నది. శత్రువు చాల టాంకులను, తుపాకులను, వందలకొలది మరఫిరంగులను, వేలకువేల ఖైదీలను గోల్పోయెను. ఒక్క ఒడెస్సా రంగమునుండి మాడ్రిడు మాత్రము

టొబ్రూకుపై రాత్రంతా విమానదాడి

(౩౩)

కాని జననష్టమేమీ కలగలేదు

లిబియాపరిస్థితులపరిశీలన

కెయిరో, సెప్టెంబరు 14:—

మధ్యప్రాచ్య సైన్యాధికారులు ఇవాళ ఇట్లు ప్రకటించిరి:—

టొబ్రూకు ప్రాంతమున మనయుద్ధనౌకాదళములు శత్రుస్థానములలోనికి కొన్ని చోట్ల చాలాలోపలికి చొరబడినవి. కాని శత్రువు కనిపించలేదు. మనసైనిక సంచలన ఫలితంగా, టొబ్రూకురక్షణ తూర్పుపాంతంపై శత్రుఫిరంగులు చాలా తీవ్రంగా ప్రయోగింపబడినవి. రాత్రి శత్రువిమానములు ఎడతెగక బాంబులదాడి జరిపినవి. కాని జననష్టములుగలుగలేదు. ముఖ్యవస్తు నష్టం కలుగలేదు. సరిహద్దు ప్రాంతమున శత్రుగస్తీదళములు మామూలు కంటె కొంచెం విస్తృతంగా తిరిగినవి. వాటిని మనవారు జయప్రదంగా ఎదిరించుచున్నారు.

లిబియాపరిస్థితుల పరిశీలన

పడమటి ఎడారిలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

లిబియాలోని ఆక్సిసుసైన్యములను బలపరచినందువల్ల కలిగిన ప్రథమఫలితములు ఇవాళటి కెయిరోప్రకటనలో సూచింపబడినవి. శత్రుగస్తీదళములు మామూలుకంటె విస్తృతంగా తిరుగుచున్నవని అందులో తెలుపబడెను. అధికారబృందములు ఏమీ చెప్పకున్నా శత్రువు గతసంవత్సరపు పాఠములను నేర్చుకొని నౌకాదళ శతఘ్నుల బారిని పడకుండా కోస్తాకు దూరముగా నుండి దక్షిణము విశాలభాగము తిరుగుచున్నట్లు ఈచర్యను అర్థంచేసుకొనవచ్చును. ఈ గస్తీ సంచలనము సముద్రయుద్ధమువలె నుండును. కొన్ని బలిష్ఠమైన చోట్లను నౌకాస్థావరములకు పోల్చవచ్చును. వాటిమధ్య విస్తారభాగంలో గస్తీదళములు స్వేచ్ఛగా తిరుగవచ్చును. ఎడారి సులువైన ప్రాంతంకాదు. అందువల్ల టాంకుల చక్రాలు అరిగిపోకుండా, రెండుటాంకులను మోసుకొనిపోవు పెద్దలారీలను, వాటివెంట నీరు, పెట్రోలు తీసుకొనిపోవు కంబళిపురుగువంటి చక్రాలుగల బండ్లను జర్మనులు ఉపయోగిస్తున్నారట. మన గస్తీదళములు పొందిన జయములకు ప్రతిక్రియగా టొబ్రూకు ప్రాంతమున శత్రుసంచలనము తీవ్రమగుట గమనించదగినది.

ఇటీవల ప్రాయికముగా ప్రతిరాత్రి మనగస్తీదళములు కొందరు శత్రుసైనికులను హతమొనర్చుటయు, కొందరిని గాయపరుచుటయు, శత్రుగస్తీదళములు కనిపించకుండుటయు జరుగుచున్నది. ప్రతిక్రియగా శత్రుస్టూకా బాంబర్లు దాడులు జరుపుట, పెద్ద ఫిరంగులు పేల్చుట జరిగేది, కాని, వాటి అత్యల్ప జననష్టం కలుగును. అయినా టొబ్రూకు ప్రాంతంలో ఆకాశంనుండి ఎక్కువదాడులు జరుపుచూ, సరిహద్దుప్రాంతమున సైనికులు పోటు సాగించిన వింతపడవలసిన అవసరం లేదు. టొబ్రూకుదుర్గంలోమాత్రం అంతా సిద్ధంగానున్నది. ఇక్కడ కూడ, బ్రిటిషు నౌకాశతఘ్నులబారుకు రాకుండా శత్రువు స్థానంచేయలేదు.

12 వేల పురుషులు, 7 వేల యువజనోద్యమ సభ్యులు సేనలలోచేరుటకుగాను వెళ్లిరి. ఒక్క సోవియటు సైనికుడు 22 రుమేనియనులను తనసున్నీ కెట్లాహతులిచేసెనో, మరఫిరంగినుపయోగించు వాడొకడు 300 శత్రుసైనికులనెట్లు నాశముచేసెనో వ్యాసము వివరించుచున్నది. కర్నల్ ఆసిపాల్ నాయకత్వమున పనిచేయుచున్న నౌకాసేనదళ మొకటి మేనియను పటాలమును యితర శత్రుసేనలనుండి పేరుచేసి, సముద్రమునైపు పారద్రోలి వారిలో చాలమంది నెట్లుచెంపెనో వ్యాసం వివరించుచున్నది. మూడుగోజుల నిరంతర పోరాటమునందు నౌకాసైనికుల మొదటి పటాలము రెండు శత్రునౌకాసైనికపటాలములను చాల టాంకులను, తుపాకులను, మరఫిరంగులను నాశముచేసి చాల యుద్ధసామగ్రి పట్టుకొనెను. పోరాట మింకను అతి ఘోరముగా జరుగుచున్నది. కాని శత్రువుకు లాభమేమియు కలగలేదు. ఒడెస్సానగరము దుర్భేద్యమగు కోటయైనది.

క్రొత్త అరువుకవులు కార్యక్రమము

500 కోట్ల డాలర్ల వ్యయము

కాంగ్రెసుకు రూజ్వెల్టు సందేశం

వాషింగ్టను, సెప్టెంబరు 14:—

బ్రిటనకు ఇతర ప్రజాస్వామిక దేశములకు అరువుకవులు పద్ధతులపై సప్లయిచేయుటకు మరి 500 కోట్ల డాలర్లవ్యయమునకు సమ్మతించవలెనని కాంగ్రెసు సభలకు రూజ్వెల్టుగారు 15 వ తేది సందేశము పంపెదరు. ఇదివరకు 700 కోట్ల డాలర్లు ఇందుకుగాను ఖర్చుపెట్టబడెను. ఈ మొత్తములో 75 కోట్లకు తప్ప మిగతదబ్బు ఏ కార్యమునకెంత పెచ్చింపబడునో విభజించబడెనని రూజ్వెల్టుగారు జూను నెలలో చెప్పియుండిరి. మిగత మొత్తమునకు సోమవారము పంపు సందేశములో లెక్కలను వివరింతురు. కాంగ్రెసు చర్చించవలసిన ఇతర ముఖ్యవిషయములు గలవు. కాంగ్రెసు ప్రతినిధుల సభలో 35840 లక్షల డాలర్ల పన్ను విధించు బిల్లును సోమవారము నాడు చర్చించును.

అమెరికా సంయుక్త రాష్ట్రములలో ప్రదర్శింపబడుచున్న ఫిల్మ్‌లు ఆదేశమును యుద్ధమునకు పురికొల్పునట్టివిగా నున్నవా అను విషయమును సెనేటుసభ మొట్టమొదట చర్చించును. గ్రేటాడిక్టేటరు అను ఫిల్మ్‌లో నటించిన ఛార్లీ ఛాప్లిన్‌గారు సంజాయిషీ యిచ్చుటకుగాను అక్టోబరు 6 వ తేదీ హాజరు కావలెనని ఉత్తరువు పంపబడినది.

అట్లాంటిక్ యుద్ధమున గెలుపు

జపానువట్ల ఉపశాంతి విధానమవలంబింపబడదు

న్యూజిలాండు ప్రధాని అభిప్రాయములు

ఆక్లండు, సెప్టెంబరు 14:—

న్యూజిలాండు ప్రధాని అయిన పీటర్ ఫ్రేజరుగారు బ్రిటనుకువెళ్లి అక్కడినుండి యూనైటెడుస్టేట్సుద్వారా పాత్‌అమెరికను క్లిప్పరులో ఇక్కడికి తిరిగివచ్చెను. అతడు ఇట్లు తెలిపెను.

అట్లాంటిక్ యుద్ధమును గెలుస్తున్నాము. గతమూడుమాసములనుండి గెలుచుచున్నాము. అందువల్ల న్యూజిలాండు వర్తకనౌకాస్థితి బాగుపడుట ఒకఫలితము. జూలైతో అంతమయిన ఋతువునందు ఉత్పత్తిఅయిన న్యూజిలాండు వెన్న అంతా పంపబడెను. లేదా పంపబడుచున్నది."

సామ్రాజ్య యుద్ధమంత్రివర్గము

సామ్రాజ్య యుద్ధ మంత్రివర్గ ముండవలెనని కొందరు కోరుచున్నారు. సహకారమును ఎక్కువచేయు పద్ధతిని న్యూజిలాండు ఆలోచించును. కాని అలాంటి మంత్రివర్గమున న్యూజిలాండు ప్రధాని స్థిరమైన సభ్యుడుగా నుండజాలము. ప్రధాని తన దేశంలోనే ఉండవలెను. ముఖ్యంగా పసిఫిక్‌లో అశాంతి సమయమున ఉండుట అవసరమని ఫ్రేజరుగారు చెప్పిరి.

జపానుపట్ల విధానము

పసిఫిక్ పరిస్థితిని నేను అధ్యక్షుడు రూజ్వెల్టుతో పూర్తిగా చర్చించినాను, జపానుతో రాయబారములు ఇంకా సునిశితస్థితిలో నున్నవి అవి జయప్రదమగునని చెప్పుట అసాధ్యము. ఒకటి మాత్రము స్పష్టము. జాతిసమితికి నష్టం కలిగించునట్లు ఉపశాంతివిధానం అవలంబింపబడదు. ఆ సంగతిని జపాను అంగీకరించునని ఆశించవలసియున్నది." అని ఫ్రేజరుగారు చెప్పిరి.

కెనడాతో న్యూజిలాండు చేసుకొన్న ఒడంబడిక ఆరునెలలలో అంతము కానుండెను. అది యుద్ధము జరుగుకాలమువరకు పొడిగింపబడెను. నేను వెలింగ్టను చేరగానే గ్రంథపరచబడును. వెలింగ్టనులో యూనైటెడు స్టేట్సు గాయబారము స్థాపించుట సరించి ఇంకా మాటలు జరుగుచున్నవి అని కూడ ఫ్రేజరుగారు చెప్పిరి.

సూయజు కాలవ ప్రాంతంపై విమానదాడి

ఆస్తికి స్వల్పనష్టము

కెయిరో, సెప్టెంబరు 14:—

పేకుపన సూయజుకాలవ ప్రాంతంపైకి శత్రువిమానములు వచ్చి కొన్నిబాంబులు వేసినవి. వాటివల్ల ఆస్తికి స్వల్ప నష్టం కలిగినది. జనహాని లేదు. కెయిరో ప్రాంతమున, అనేక రాష్ట్రాలలోకూడ హెచ్చరికలు మ్రోగించబడినవి. అని ఈ బిష్టు దేశీయమంత్రివర్గంవారు ప్రకటించిరి.

టెహరానులో ఆక్సిసురాయబార నిర్గమన ఉత్తరువు

జర్మనులందరు పోలీసులకు స్వాధీనంకావలెను

ఇరానురాజు ఆభరణములగురించి ప్రశ్న

లండన్, సెప్టెంబరు 14:—

టెహరానులోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు:—

టెహరానులోని జర్మను, ఇటాలియను, రుమేనియను, హంగేరియను రాయబారములలో సిసలైన ఉద్యోగులనందరిని మంగళవారంనాడు వెళ్లిపోవలసినదని ఇరాను ప్రభుత్వము ఆజ్ఞాపించినది.

ఈ సంగతి బ్రిటిషు రాయబారమునకు తెలియజేస్తూ, రేపు(సోమవారం) మరికొంతమంది జర్మనులను బ్రిటిషు,రష్యనుఅధికారులకు ఒప్పగిస్తామనికూడ ఇరాను ప్రభుత్వము వారు చెప్పిరి.

ఇరాను అంతటానున్న జర్మనులు తక్షణమే పోలీసులకు స్వాధీనంకావలసినదని శనివారంరాత్రి ఇరానురేడియో తెలిపినది జర్మను రాయబారకార్యాలయ ఆవరణలో చేరిన 800 మంది జర్మనులను అక్కడినుండి తొలగించి, బారాకాసులలో నిర్బంధమునుంచుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి.

రాజువద్దకు రాయబారము

కొంతమంది మంత్రులు, పార్లమెంటు సభ్యులతోసహా, టెహరానుకు ఉత్తరమున కొండలలోనున్న ఇరానురాజుగారి వేసవి నివాసమునకు త్వరలో వెళ్లి దేశమునందు జరుపవలసిన సంస్కరణములగురించి రాజుగారితో చర్చించెదరని తెలియుచున్నది. ఈ సంస్కరణల విషయము ప్రస్తావించకూడదని ఇంతవరకు నిషేధముండెను. ఈ రాయబారము సంగతి నిన్న ఇరాను పార్లమెంటుయొక్క రహస్య సమావేశములో చర్చింపబడెనని అనుకొంటున్నారు. నేటి బహిరంగ సమావేశములో కూడ మరికొంత చర్చ జరుగవచ్చును. ఆంగ్లో-సోవియటు సైన్యగమనము పూర్తి అయినది మొదలు ప్రభుత్వంలో తీవ్రమైన మార్పులు జరుపవలెననిన్నీ, గత 4 సంవత్సరాలలో జీవనవ్యయము మూడింతలుగ జేసిన ఆర్థిక విధానమును పూర్తిగా మార్చివేయవలెననిన్నీ ఇరాను ప్రజాభిప్రాయం వ్యక్తమగుచున్నది.

రాజుగారి అభరణములు

ప్రజల దృష్టి నాకర్షించి, పార్లమెంటులో చర్చ కాబోవు మరొక విషయం రాజుగారి ఆభరణములు, వీటిని టెహరానునుండి పంపివేశారని ఇటీవల అన్నారు. ఇంత సున్నితమైన ప్రశ్నను బహిరంగంగా లేవదీయగలుగుట గమనింపదగినసంగతి. రాజుగారి ఆభరణములు ఎక్కడనున్నవని తాత్కాలిక ఖజానామంత్రిని ప్రశ్నింపగా కరెన్సీ నోట్లసూలధనంలో ఒకభాగంగా మండిన ఆభరణములు విషమస్థితిలోకూడ ఖజానాలోనే ఉండినవనిన్నీ, తక్కినవి మామూలుగా టెహరానులోనసలిస్తాను రాజమందిరమున నుంచబడుచున్నవనిన్నీ, ఆ ప్రక్క భవనమునకు మరమ్మత్తు జరుగుచుండగా ఆఆభరణములను బాంకులో ఉంచిరనిన్నీ, అవి ఇప్పుడు తిరిగి రాజమందిరమునకు చేర్చబడినవనిన్నీ అతడు బదాబిచ్చెను.

ప్రతినిధులకు ప్రభుత్వంలో ఎక్కువ పలుకుబడి ఉండాలని ఉప్పుడు ప్రజలు ముఖ్యంగా కోరుచున్నట్లు తెలిసినది.

కెంటుప్రభువుగారు లండను చేరిరి

కెనడాలో 15 వేల మైళ్ల పర్యటనమొనర్చిరి

లండన్, సెప్టెంబరు 14:—

కెనడాలో అనేక సైమానికశిక్షణాలయములను చూచి, కెంటుప్రభువుగారు (రాజు సోదరుడు) తిరిగివచ్చిరి. వారు కెనడాలో 15 వేల మైళ్ళ ప్రయాణంచేసిరి. వారి పర్యటనము అతి జయప్రదంగా జరిగినది. వారు కెనడాకు వచ్చినందుకు అందరు సంతోషించారు.

టర్కీలో భూకంపము

200 మంది మరణించిరి

గోము, సెప్టెంబరు 14:—

ఆసియాలో టర్కీ ప్రాంతములలో జరిగిన భూకంపంవల్ల 200 మందికి పైగా మరణించిరి; అని అధికార ఇటాలియను వార్తాసంఘమునకు ఇస్టాంబూలు నుండి వార్త వచ్చినది.

రష్యాకు బ్రిటిష్ నౌకాదళసహాయము

బ్రిటిష్ నౌకాశాఖామంత్రి ప్రసంగము

"రష్యాయుద్ధమే బ్రిటిష్‌వారియుద్ధం"

లండను, సెప్టెంబరు 14:—

బ్రిటిష్ నౌకాశాఖామంత్రియగు ఏ. వి. అలెగ్జాండరుగారు నేడు ఆదివారం నాటింగ్‌హాం నగరమందు ఇట్లు చెప్పిరి:—

రష్యాకు నౌకాదళ సహాయమును ఇంగ్లాండు పలువిధములుగా చేయుటకు అవకాశము కలదు. కాని ఆ వివరములను నేను వెల్లడించితే మన శత్రువునకు మన తంత్రమును తెలియజేసినట్లగును కనుక వెల్లడింపజాలను.

రష్యా మనకు మిత్రరాజ్యము. కనుక మన శక్తివంచనలేకుండా రష్యాకు చేయగల్గిన సహాయమునంతను చేయవలెను.

ప్రస్తుతం శత్రువావలతో పెద్ద నౌకాయుద్ధమేదియు జరుగదు. అట్లాంటిక్కు సముద్రములో జరుగుచున్న నౌకాసమరమే ఇంగ్లాండుకు సంబంధించిన ప్రస్తుత ముఖ్యవ్యవహారము. ఇటీవల అట్లాంటిక్కు సముద్రసమరము సవ్యముగానే సాగినది. కాని పర్యవసానము నిర్ధారణగా తెలియలేదు.

రష్యాకు మనము పూర్తిగా సహాయము చేయవలెనన్నే విషయమును ప్రభుత్వసభ్యులందరును ఆమోదించెదరు కాని, యీ సహాయము యొక్క పరమార్థమును సరిగా అన్వయించుకొనక అపార్థము చేసికొన్నవారెవరైన నున్నయెడల, అట్టివారు బ్రిటిషువారి యుద్ధ ప్రయత్నములకు భంగము కలుగజేయు నిమిత్తమే అట్టి అపార్థమును కల్పించుకొనుచున్నారని భావించవలెను. రష్యాకు మనము ఎక్కువగా సహాయముచేయు నిమిత్తమై మనఫాక్టరీలలో ఆయుధసామగ్రిని ఎక్కువగా ఉత్పత్తిచేయవలెను. అవసరమైతే, యింతశ్రమపడి మనముత్పత్తిచేసిన యీ సామగ్రులను మనకు లేకుండాకూడా పంపవలసివచ్చును. మనకున్ను రష్యాకున్ను సంబంధించిన యీయుద్ధము సమష్టి ప్రయోజనమైయున్నది. కనుక రష్యాకు సహాయము చేయుటవల్ల మనకుమనమే సహాయము చేసుకొన్నవారమగుదుము.

సముద్రమార్గములయందు దొంగచాటుగా నావలను ముంచుట ఎంతమాత్రమును సహింపజాలమనియు, అట్లాంటిక్ సముద్ర పశ్చిమ ప్రాంతములో జర్మనులు దారికొట్టినట్లునౌకలను ముంచుటకూడదనియు అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు స్పష్టంగా తమ సందేశములో ప్రకటించియుండిరి. హిట్లరును ముందుగా హెచ్చరించిరి. ప్రజాస్వామ్య రాజ్యముల సంరక్షణార్థమును అఖిలప్రపంచ శ్రేయస్సుకొరకును రూజువెల్టుగారిట్టి ప్రకటనచేసిరి. ఈమాటను లక్ష్యంచేయక జర్మను జలాంతర్గాములు దుర్మార్గములను చేసినయెడల, అమెరికను యుద్ధనావలు ముమ్మరముగా ఆ జర్మనునావలపై ఫిరంగులను బారుచేయగలవు. అమెరికనుయుద్ధనావలు చాలా చురుకుగా గురిచూసి కొల్చగలవు. అందుకు సందేహంలేదు.

అమెరికను నావలను మాత్రమేగాక అమెరికా పరిరక్షిత సముద్రప్రాంతములలో తిరిగెడి ఏదేశపు వర్తకనావలనైనను రక్షించుటకు అమెరికను యుద్ధనావలును, అమెరికను విమానములును పహరా తిరుగుచుండగలదని రూజువెల్టు వెల్లడించెను. రూజువెల్టుగారును చర్చిల్లుగారును కలిసి సంప్రతించినందుకు యిది ఫలితమనియు, బ్రిటిషునావలకు ఇది మహోపకారమనియు నేను నొక్కివక్కాణింపకతప్పదు.

ఫ్రాన్సులో అస్త్రధారణ నిషేధము

జర్మనుసేనాని ఆజ్ఞ

బెర్లిన్, సెప్టెంబర్ 14:—

తుపాకులు రివాల్వర్లు పిస్తోళ్లు మొదలగు ఆయుధములను, ఏ రకం యుద్ధ సామగ్రిని కూడా ఎవరూ ఉంచుకొనగూడదు. అలా ఉంచుకొన్నట్లయితే, మరణదండన విధించబడును అని ఆక్రమిత ఫ్రాన్సులో జర్మను సైన్య నాయకుడైన వాన్‌స్టూల్ప్నాగెలు అన్నిపత్రికలలోను ఆజ్ఞ ప్రకటించెను అని ఎమీమండి స్విస్ వార్తాసంఘమునకు వార్త వచ్చెను.

శుక్రవారం రాత్రి పారిసులో ప్రతినిధి చభామందిరం జెనకమీద్దెలో ఒక జర్మను సైనికోద్యోగిని వలసురు ఫ్రెంచి యువకులు చంపయత్నించిరని పారిసు నుండి వార్త వచ్చినది. అనేకమందిని కమ్యూనిస్టులకు రెండుమొదలు 7 సంవత్సరములవరకు కఠిన శిక్ష విధింపబడెనని మరొక పారిసు వార్త వచ్చినది.

వస్తూంది దసరా!

ఈ "భారతమాత" వస్త్రములు ధరించితే లక్ష్మీ ప్రదంగా ఉంటుంది.

చేతిమగ్గములమీద నాణ్యముగా నేయబడ్డవి.

ది ఇండియన్ హాండ్‌లూమ్ టెక్స్‌టైల్స్ కంపెనీ,

(రిజిస్టర్డు), పందలపాక, త్రూర్పు గోదావరిజిల్లా.

రాజాస్నో వారి కస్తూరి సోపు

మంచి సువాసన గలది.

3 బిళ్లలు గల పెట్టె అ. 12.

రష్యాకు బ్రిటిషు రాయలు విమానదళము

బ్రిటిష్ విమానములుకూడా విడిగాసప్లయిచేయుట

పోరాటవిమానాలు ఎక్కువగా పంపబడెను

మిత్రరాజ్యములసంతసము

లండను, సెప్టెంబరు 14.—

విమానదళరూటరునిలేఖరి ఇట్లువ్రాయుచున్నాడు:—

బ్రిటిషురాయలు ఎయిరుఫోర్సుయొక్క ఒకభాగము రష్యాకు పంపబడినది. రష్యాయొక్క విషమస్థితిలో ఇవి పంపబడినది. ఇప్పటికి 3 నెలలనుండియు రష్యా-జర్మనీ యుద్ధము జరుగుచున్నది. ఇంతబ్రహ్మాండముగా ప్రపంచములో ఇదివర కెన్నడును యుద్ధము జరిగియుండలేదు. శీతకాలం వచ్చేలోపుగా రష్యాను జయించవలెనని జర్మనులు సంకల్పించియున్నారు. వందలకొలది బ్రిటిషువిమానాలు ఇంగ్లండునుండి రష్యాకు పంపబడెనని బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌గారు గతవారం కామన్సుసభలో వెల్లడించియుండిరి. కనుక యీవరకే చాలా బ్రిటిష్‌విమానాలు రష్యాకు చేరియున్నవని చర్చిల్‌గారి మాటనుబట్టియే గ్రహించవచ్చును. ఇంతవరకు రష్యాకు పంపబడిన బ్రిటిష్‌విమానము లన్నియు పోరాట విమానములే.

ఒకవిమానదళభాగము అనగా ఆ విమానములు, దానిని నడిపించే వైమానికవర్గము, అదనంగా నిల్వవుండే వైమానికవర్గముల బలము, దానికి సంబంధించిన విమానాశ్రయ ఇంజనీరువర్గము, వీరందరు పంపబడినారని అర్థము. ఎన్నివిమానములు ఆవర్గమునకు చెందినవో, ఎందరుచేరియున్నారో ఆలెక్కవివరములు యీయుద్ధసమయంలో వెల్లడింపబడవు. విమానములజట్లు రెండుచేరితే ఒక విమానదళశాఖ యని లెక్కింపబడును అని ఫ్రాన్సులో యుద్ధముజరిగినప్పుడు నిర్ణయింపబడెను.

ఇప్పటికి అంతకంటెను ఎక్కువ విమానములు చేర్చబడియున్నవి. ఇప్పుడు రష్యాకు పంపబడిన బ్రిటిషువిమానదళమునకు దళాధిపతిగా ఎవరు పంపబడిరో పేరు తెలియలేదు. ప్రస్తుతం రష్యను యుద్ధరంగములో ఉభయపక్షముల విమానబలమున్ను ఇంచుమించుగా సమతూగుచున్నది. అందువల్ల రష్యను విమానములను హెచ్చించు నిమిత్తమై బ్రిటిషు విమానదళము పంపబడినది.

ఈ బ్రిటిషు విమానాలు రష్యనుల విమాన వాహినిలో భాగంగా చేర్చబడును.

రష్యాకు బ్రిటిషు విమానాలు విరివిగా సప్లయి చేయబడెను

రాయలు ఎయిర్‌ఫోర్సుదళములుమాత్రమేగాక, (అనగా బ్రిటిషువైమానికవర్గముతో సహా పంపబడిన విమానదళమేగాక) కేవలము విమానాలుమాత్రమే కొన్ని యింగ్లండునుండి రష్యాకు పంపబడెను. ఈవిమానాలనురష్యను వైమానికులే నడిపించుకోగలరు. కాని యీ విమానాల వివరములు వెల్లడింపగలవు.

రష్యాకుపంపబడిన బ్రిటిషువైమానికులు తమ రాయలు ఎయిర్‌ఫోర్సు విమానమును యుద్ధరంగములో యీవరకే నడిపించుచుండవచ్చును. లెనిన్‌గ్రాడు నగరము మీదకు, ఒడెస్సానగరముమీదకు, కీవునగరంమీదకు మాస్కోమీదకు జర్మను విమానస్థితంబములు దాడిజేయలుచున్న యీ సమయములో ఆ జర్మను బాంబువిమానాలతో పోరాడి వానిని తరిమివేయగల్గుటకై రష్యాకు ఎక్కువగా పోరాట విమానములే కావలెను.

మాస్కలు టిమోషెంకో అను రష్యను సేనాని జర్మను సేనలపై ఎదురుతిరిగి ప్రతిఘటించి జర్మనులను మధ్యరంగంలో వెనుకకు తరుముచున్నారు. అందువల్ల కొలదిమూరం ఏకధాటిని ఎగిరిపోగల బాంబువిమానాలుకూడా కావలెను. దూరప్రయాణం ఏకధాటిని చేయగల బాంబువిమానాలుకూడా కొన్ని కావలెను. వీనితో జర్మనీకి వెళ్లి బర్లిను నగరంమీద బాంబులువేసిరావచ్చును. జర్మనీమీదకు అటు ఇంగ్లాండునుండియు ఇటు రష్యానుండియు విమానదాడి జరుగవలెను. రాబోవు శీతకాలంలో యీ రీతిగా సాగింపబడును.

రష్యను బాంబులుసైజులు బ్రిటిషు బాంబు మాదిరిగా ఉండవు. అందువల్ల బ్రిటిషు బాంబు విమానములలోవుండే బాంబు అరలయందు రష్యను బాంబులను అమర్చుటకు వీలు కాజాలదు. కనుక బ్రిటిషువారే తమ బాంబులనుకూడా రష్యాకు సప్లయిచేయవలెను. ఈ బాంబులను సమృద్ధిగా రష్యాకు సప్లయిచేసిన పిమ్మటనే రష్యాలో బ్రిటిషు బాంబు విమానాలు ఉపయోగపడును, కాని యీ సప్లయిలనుచేయుట బ్రిటిషువారికి దుష్కరకార్యముకాదు. అట్టి సప్లయిలను చేయుట యీ వరకే కొంతసాగింపబడెను. పక్షిగూడుండా రష్యాలోనికి మార్గం ఏర్పాటు చేయబడెను. దీనికితోడ్పాటుగా ఉత్తరమున ఉత్తరధ్రువసముద్రప్రాంతపురష్యను లేవు పట్టణమును మూర్మాన్‌స్కునకుకూడా బ్రిటిషు సామగ్రులు చేర్చబడవచ్చును.

మిత్రరాజ్యాల సంతోషము

కెయిరో, సెప్టెంబరు 14:—

ఈజిప్టులోని కెయిరో నగరము బ్రిటిషు రాజ్యాల దక్షిణరంగ ప్రధాన కార్యస్థానమగానున్నది. రష్యాకు తోడ్పడి రష్యాను కాపాడుటవల్లనే ముఖ్య ప్రాచ్య రాజ్యాల క్షేమము ఆధారపడియున్నది. ఇండియాయొక్క క్షేమమున్ను, ఆఫ్రికాఖండముయొక్క క్షేమమున్ను ఆధారపడియున్నది. ఇంకను రష్యాకు ఇంగ్లాండు యొక్కప సహాయమునుచేసి తోడ్పడగలదని ఇచటి పౌరులను సైనికాధికారులను ఆశించుచున్నారు.

బ్రిటిషు పత్రికల అభిప్రాయము

డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక ఇట్లు వ్రాయుచున్నది:—

రష్యాకు పంపబడిన బ్రిటిషు రాయలు ఎయిరు ఫోర్సు విమానదళము చాలా పెద్దది. ఈ విధంగా బ్రిటిష్‌విమానాలతో బాటు బ్రిటిష్ వైమానికులను ఇంజనీర్లను కూడా పంపుటవల్ల రష్యాకు చాలా శ్రేయస్కరము.

డెయిలీ మెయిలుపత్రిక యిట్లు వ్రాయుచున్నది. లెనిన్‌గ్రాడు నగరరక్షణకై బ్రిటిష్‌విమానాలు రష్యాకు పంపబడినవి. పంపబడిన విమానాలు శ్రేష్ఠమైనవి. కాని రష్యాకు వాణ్యమైనసరకు మాత్రమేగాక, బాహుళ్యమైన సరకు కూడా పంపవలెను. ఇంకను ఎక్కువగా పంపవలసియున్నది.

లివర్పూలు డెయిలీపోస్టుపత్రిక యిట్లు వ్రాసెను:—రష్యాతో కలిసి ఇంగ్లాండుకూడా పోరాడుటకు నిశ్చయించుకొన్నది. అందుకు నిదర్శనముగా బ్రిటిషువిమానదళము పంపబడినది.

బ్రిటిష్ నౌకాశాఖామంత్రియగు అలెగ్జాండరుగారు రష్యాకు బ్రిటిష్ నౌకాదళము కూడా సహాయము చేయుచున్నదని చెప్పిరి. ఈమాటలను రష్యనులు వినగలరేగాని బ్రిటిష్ నౌకాదళము చేయుచున్న సహాయమును వారు చూడజాలకపోవుట విచారకరము. రష్యా మీద శత్రువులు

చింతలపూడి తాలూకా క్షామనివారణపనులు

జిల్లా బోర్డువారు 136 వేల రూపాయలు మంజూరుచేయుట

జిల్లాబోర్డు ఉద్యోగులకు కరవు అలవెన్సు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, సెప్టెంబరు 14:—

ఈనెల 12 వ తేదీ మధ్యాహ్నము నడిపూడియందు ప॥ గోదావరిజిల్లాబోర్డు సాధారణసమావేశము జరిగియుండెను. శ్రీ డా॥ మూల్పూరు రంగయ్యగారధ్యక్షతనహించిరి.

చింతలపూడి తాలూకాలో కరవు నివారణపనులు

సమావేశమందు బోర్డువారు చింతలపూడి తాలూకాలో క్షామబాధితుల సహాయార్థము జిల్లాకలెక్టరుగారి శిఫార్సుల కనుగుణ్యముగా వెంటనే రు 1,36,000 విలువగల రోడ్లను నిర్మించుటకు తీర్మానించిరి.

కరవు అలవెన్సు

ఏలూరులో నివసించునట్టియూ, నెలకు రు 30/- తక్కువ జీతములుగలట్టియూ బోర్డు ఉద్యోగులందరకూ, నెలకు 1 రూపాయ చొ॥ కరవు అలవెన్సు యిచ్చుటకు నిర్ణయింపబడెను.

హరిజనబాలురకు అడ్మిషను ఫీజు

బోర్డు పాఠశాలలలో దేనియందునూ, హరిజనబాలురకు అడ్మిషనుఫీజు ప్రవేసములు చేయకుండుటకు బోర్డువారు తీర్మానించిరి. స్కూలు జీతములు వసూలు చేయకుండుట కిదివరకే నిర్ణయించియున్నారు.

ఏలూరులోని గాంధీ సహకార చర్మ పరిశ్రమాలయమునకు బోర్డువారు రు 400/- విరాళము మంజూరు గావించిరి.

బోర్డు కార్యాలయ భవనములను ఇంకనూ 3 ఏండ్లవరకూ ప్రస్తుతమున్న భవనములందే యుంచుటకునూ, బోర్డు యింజనీరు ఆఫీసు నూతనముగా నిర్మింప బోర్డు బిల్డింగ్సులోనికి మార్చుటకునూ నిర్ణయించిరి.

రాజోలుతాలూకా వైద్య మండలి వార్షికోత్సవము

మానేపల్లి, సెప్టెంబరు 13:—

రాజోలు తాలూకా ఆయుర్వేద వైద్య మండలి ద్వితీయ వార్షికోత్సవము ఈగ్రామంలో నేటి మధ్యాహ్నం జయప్రదముగ జరిగినది. ఔషధ మాలికా ప్రదర్శనము శ్రీ దంతులూరి రామచంద్రరాజుగారి యధ్యక్షతను జరిగెను. శ్రీ కలిదిండి బాపిరాజుగారు పతాకోత్సవము జరుపుచు, ధన్వంతరి యేర్పరచిన గోవు చిహ్నముయొక్క ప్రాధాన్యమును వివరించిరి. ఔషధాది ప్రదర్శకులకు యోగ్యతా పత్రములు సమర్పించిరి. అగ్రశ్రేణులను పండిత భమిడిపాటినృసింహశాస్త్రిగారు ఆయుర్వేద వైద్యప్రబోధము గావించిరి. ముందుసంవత్సరమునకు కార్యనిర్వాహక వర్గ సభ్యుల నెన్నుకొని సభ ముగించిరి. మండలి వారికి శ్రీ భమిడిపాటి పార్వతీశంగారు సకల సౌకర్యముల నొనగూర్చిరి. (ఒ. వి.)

ఏలూరు అడిషనలు పబ్లికు ప్రాసిక్యూటరు

శ్రీ అడవి రామారావుగారు మరల నియమింపబడుట

ఏలూరు, సెప్టెంబరు 14:—

గత మూడు సంవత్సరముల నుండియూ ఏలూరు అడిషనలు పబ్లికుప్రాసిక్యూటరుగా పనిచేయుచున్న శ్రీ అడవి రామారావుగారిని మరల ఈరోజునుండి 3 సంవత్సరములు సదరు పదవియందే నియమించుచూ ప్రభుత్వమువారు రుత్తర్వులపంపిరి. (స్వ. వి.)

కృష్ణాజిల్లా ఆదిఆంధ్ర మహాసభ

బెజవాడ, సెప్టెంబరు 14:—

ఈ నెల 21 వ తేదీ చల్లపల్లిలో సమావేశమగునని ప్రకటింపబడిన కృష్ణాజిల్లా ఆదిఆంధ్ర మహాసభ ఆ తేదీలో జరుగదనియు ఏ తేదీని జరుగునది ముందు ప్రకటింపబడుననియు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ క. కూర్మయ్యగారు వ్రాయుచున్నారు.

తిరుపతి సత్యాగ్రహి విడుదల

తిరుపతి, సెప్టెంబరు 14:—

తిరుమలకొండ నివాసియగు, ఆయుర్వేద డాక్టరు నగు శ్రీ అత్తిపట్టు రంగణ్ణగారు అలిపూరు జైలులో శిక్ష ననుభవించి నేటిదినం తిరుపతికి వచ్చిరి. (స్వ.వి.)

బళ్లారికి కన్నడహైస్కూలు

స్థాపించుటకై వీరశైవసంఘంవారి ప్రయత్నం

విద్యాశాఖాధికారివద్దకు రాయబారము

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, సెప్టెంబరు 14:—

బళ్లారిజిల్లాలో కన్నడిగులసంఖ్య దాదాపు నూటికి అరువదివంతులున్ననూ, బళ్లారిలో నున్న నాల్గు హైస్కూళ్లలో ప్రస్తుతము జేనిలోను కన్నడభాషలో బోధించుటకు సౌకర్యములేదు కాన మదరాసు వీరశైవ విద్యాసంఘసంఘమువారు బళ్లారి గాంధినగరములో ఒక లింగాయతుల హైస్కూలు ప్రారంభించుటకు ప్రభుత్వమువారి మోదింపవలెననికోరుచూ, సదరు సంఘపరముగా, నిన్న ఇచ్చట మకాముచేసిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను గారి వద్దకు రాయబారము వెళ్లిరి.

రాయబారవర్గములో యీ క్రిందివారుండిరి.—చంద్రశేఖర శాస్త్రి, డి. కె. రెడ్డి, వై. మహాబలేశ్వరప్ప, టి. వీరమల్లప్ప తదితరులు. స్థాదమ్మగారితో, సదాశివరెడ్డి, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరైన కన్నప్పగార్లుండిరి.

తేనెనతేధనము సమకూరునెడి హామీ ఇచ్చినఎడల, నూతన హైస్కూలు ప్రారంభించనగునని రాయబారమునకు స్థాదమ్ గారు జవాబొసంగిరి.

గాంధినగరములో స్కూలుకై నిర్దేశింపబడిన స్థలమును నిన్న సదాశివరెడ్డి గారుతనిఖీ చేసిరి.

బళ్లారి హైస్కూలుకు నూతన హాలు

జిల్లా విద్యాధికారి తెఱచుట

బళ్లారి, సెప్టెంబరు 14:—

నిన్న సాయంత్రము కోటలోనున్న సెంట్ జాన్స్ హైస్కూలులో నూతనముగా నిర్మింపబడిన హాలునకు జిల్లా విద్యాధికారియగు శ్రీ యు. కన్నప్పగారు ప్రారంభ మహోత్సవమును జరిపిరి.

ఫాదర్ పింటోగారు వారి నట్లొరింప కోరుచు, హాలు నిర్మాణమునకు పి. డబ్ల్యు. డి. కి. నెందిన సుబ్రహ్మణ్యం అయ్యరుగారిని, రూ. 200 విరాళ మొసంగిన హాన్వేటబొలసుబ్బయ్యశెట్టిగారిని స్తుతించిరి.

ప్రారంభోత్సవమును జరుపుచు,కన్నప్పగారు పింటోగారిని శ్లాఘించిరి. పాఠశాలలో నిట్టి హాలులలో బాలురు నాటకములాడుట వలన, వారిలో కల శక్తి ప్రకటితమగుట కవకాశము కలుగునని చెప్పిరి.

"పిసినిగొట్టు" అను తెనుగు నాటకమును స్కూలు విద్యార్థులు ప్రదర్శించిరి.

(స్వ. వి.)

22 వ ఆంధ్రమహాసభ

అధ్యక్షు నియామకము విషయమై సూచనలు

విశాఖపట్నము, సెప్టెంబరు 14:—

విశాఖపట్నము ఆంధ్ర మహాసభకు అధ్యక్షుని ఎన్నుకొనుటకై 16 వ తేదిన సన్మాన సంఘ సమావేశము జరుగనున్నది. ఇంతవరకు అధ్యక్షుని విషయమై ఈ క్రింది పేర్లు సూచింపబడిన వని సన్మాన సంఘమువారు తెలుపుచున్నారు.

1. శ్రీయుతులు చల్లపల్లి రాజా, 2. బెజవాడ రామచంద్రారెడ్డి, 3. గుమ్మెడిదల వెంకటసుబ్బారావు, 4. గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, 5. సర్ ముత్తా వెంకటసుబ్బారావుగార్లు, (వీరు తమకు అవకాశము లేదని మారు తెలిపినారు) 6 ఈడ్పుగంటి రాఘవేంద్రారావుగారు.

రామాపురంలో ధాన్యందోపిడి

కోనెలకుంట్ల, సెప్టెంబరు 14:—

బౌకు సబ్ తాలూకాలో వర్షములేక విత్తనమే పడనందున ధరలు విపరీతముగా హెచ్చుటచే బీదప్రజలు కొనలేకయు, పనులు లేకయు కష్టపడుచున్నారు. కొన్ని రోజుల క్రిందట బౌకుసబ్ తాలూకాలోని రామాపురం గ్రామంలో బీదలు సుమారు యాభై అరవైమంది కులుకు సుబ్బయ్యయను ధనికుని పాతరలోని ధాన్యమును రాత్రి సుమారు 12 గంటలపుడు మూడుపుట్లధాన్యమును కొల్లగొట్టి ఎత్తుకొనిపోయిరి. ఆ సమయమున కులుకు సుబ్బయ్య వ్యాపారము పనికై తాడిపత్రికి వెళ్లియుండిరి. ఈ సమాచారము తెలిసికొని బౌకు పోలీసుస్టేషను సబ్ యిన్‌స్పెక్టరుగారు నలుగురు కానిస్టేబుల్సుతో ఆ గ్రామం మరుసటిరోజునవెళ్లి విచారించి 5 గురుని పట్టుకొని అరెస్టుచేసికొనివచ్చిరి. విచారణ జరుగుచున్నది. (స్వ. వి.)

నూజివీడుతాలూకా రైతుసంఘం

జిల్లాకలెక్టరువారివద్దకు డిప్యుటేషను

బెజవాడ, సెప్టెంబరు 13:—

నూజివీడుతాలూకాలో ఈ సంవత్సరము వర్షములేని కారణముచేత చెర్వులు క్రిందమాగాని పానులేకపోవుటయు, మెట్టపైర్లు అనగా పునాసపైర్లు పూర్తిగా నష్టపడుటయు, వ్యవసాయ కూలీలకు కూలిలేనందున కాటకపరిస్థితులు కలిగినందువలన తాలూకా రైతుసంఘము సబుకమిటి శ్రీ పొన్నం రాఘవయ్యగారు బి. ఏ. యల్. యల్. బి పోట్ల సీతారామయ్యగారు పర్వతనేని వెంకటసుబ్బయ్యగారు యీ రోజున బెజవాడ క్యాంపులోనున్న శ్రీ జిల్లాకలెక్టరుగారిని కలుసుకొని తాలూకాపరిస్థితులు చెప్పి రైతు కూలీల యీ దిగువకోర్కెలను చేయవలసినదని మనవిచేసిరి.

మెమోరాండములోనికోర్కెలు

1. కో-ఆపరేటివ్ సంఘాలకు వ్యక్తులకు యివ్వవలసిన రైతుకూలీల రుణములకు మారుటోరియము యిప్పించవలసినది. 2. శిస్తులుపనూలు, వాయిదా యిప్పించవలసినది. 3. శిస్తురిమిషను యిప్పించవలసినది. 4. టక్కావి అప్పులు యిప్పించవలసినది. 5. గ్రామాదులలో కో ఆపరేటివ్ సంఘములు పెట్టించవలసినది. 6. ఆహారపదార్థములు అమ్ముటకు డిపోలు పెట్టించుట. 7. కూలీలకు మంచినీళ్ల బావులను ఏర్పాటుచేయవలసినది. 8. కరవు పనులుచేయించవలసినది. 9. అడవులలో పశువులను పుల్లరిలేక యీసంవత్సరమూత్రమే మేపుకొనవలాగున ఏర్పాటు చేయవలసినది. 10. అడవులలో కూలీలను పన్నులేకుండ కట్టెలు తెచ్చుకొనుటకు యీ సంవత్సరము పరిమిషను యిప్పించుట. 11. నూజివీడు, ఆకిరిపల్లి, బెజవాడ, రోడ్డులో పాయికాపురమునుంచి బెజవాడకు రోడ్డు మెటలింగు పూర్తి చేయవలసినది.

పై విషయములన్ని కలెక్టరుగారు బహుశ్రద్ధగా విని 1. 2. కోర్కెలు గవర్నమెంటు చేయవలసినదనిన్నీ, వాటినిగురించి గవర్నమెంటుకు అర్జీపెట్టు కోవలసినదనిన్నీ, 3, 9, 10 కోర్కెలు విషయంలో జమీందార్లకు మహజర్లు పెట్టుకోవలసినదని వారు కూడా జమీందార్లకు వ్రాసెదనని,

4 కోర్కెవిషయంలో టక్కావి అప్పులకు దరఖాస్తులు పంపుకోవలసినదని,

5 కోర్కెవిషయంలో డిప్యూటి రిజిస్ట్రారు వారికి మహజర్లు పెట్టుకోవలసినదని తాను కూడా వారికి వ్రాసెదరని,

6 కోర్కెవిషయంలో డిపోలు పెట్టించెదమని, కూలీలను భావులకొరకు మహజర్లు పంపుకోవలసినదనిన్నీ, కరువుపనులు ఎక్కడ చేయించవలసినది తెలియపర్చుకోవలసినదని నూజివీడు, ఆకిరిపల్లి, బెజవాడ రోడ్డులో పాయికాపురమునుండి బెజవాడకు రోడ్డువేయించెదమనిన్నీ వాగ్దానము చేసిరి. (స్వ.వి.)

బెజవాడలో గొప్పవర్షము

బెజవాడ, సెప్టెంబరు 13:—

వర్షాభావమువలన బెజవాడ పౌరులచే బెజవాడలో వేంచేసియున్న క్షీరరాంబా మల్లేశ్వరస్వామివారికి వేద పంచకాటక నవగ్రహ, సుందరకాండ సూర్యనమస్కార విరాట్ పర్వ-పారాయణాలతో సహస్రఘటాభిషేకము చేయబడి పదిబస్తాలబియ్యం వండించి అన్నదానము నిన్నటిరోజుతో పూర్తి చేయబడెను.

నిన్నమధ్యాహ్నం 1 గంటకు మబ్బులు పట్టి 4 గంటలవరకు చాలా గొప్పవర్షము కురిసెను. తరువాతకూడా రాత్రి 12 గంటల వరకు కొద్దిగా వర్షించుచునేయుండెను. ఈ వర్షము ఎనిమిది అంగుళములవర్షము కురిసిన దని చెప్పుచున్నారు ఈ రోజువరకూడా కొద్దిగా ఎండకాయుచున్నను వర్షము వచ్చునట్లే యున్నది. (స్వ. వి.)

అనంతపురము ఆర్యవైశ్యసంఘము

అనంతపురము, సెప్టెంబరు 13:—

ఆర్యవైశ్యులలో నాటుకొనియున్న అనేక దురాచారములను పోగొట్టి వారిలో విద్యావ్యాప్తి గల్గించియు, వ్యాయామశాల లేర్పరచి దేహారోగ్యము కల్గించియు, వ్యాపార విషయములందు నూతనమార్గము లవలంబింపజేసియు, సంఘాభివృద్ధికి పాటుపడు నుద్దేశముతో "అనంతపురము ఆర్యవైశ్యసంఘము" మొన్న 11 వ తేదీ బళ్లారి రిజిస్ట్రారుగారి ఆఫీసులో శ్రీ కె. వెంకటరంగయ్యశెట్టిగారు రిజిస్టరు చేయించిరి. ఆ సంఘమునకు శ్రీ గోసుగొండ్ల భద్రయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షులు, గోపా లక్ష్మప్పగారు కార్యదర్శి ఇంకను కొంతమంది కార్యసభ్యులు గలరు. మండల మందంతేయూ దీని శాఖ లేర్పరుప నిశ్చయింపబడినది. (స్వ. వి.)

ఇండియన్ మెడిసను సెంట్రలుబోర్డు

ప్రభుత్వపు నామినేషనులు

ఆంధ్రులకు జరిగిన అన్యాయము

బెజవాడ, సెప్టెంబరు 13:—

కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్యమండలి కార్యదర్శి డాక్టరు గోనెళ్ల వెంకటేశ్వర్లుగారిట్లు వ్రాయుచున్నారు:—

ది 9-9-41 తేదీని వెలువడిన పోర్టుసెంటు జార్జి గెజటునందు సెంట్రల్ బోర్డుకు 5 సభ్యులను గవర్నమెంటువారు నామినేటుచేసినట్లుగా ప్రకటింపబడినది. ఇంతవరకున రిజిష్టరు కాబడిన దేశీయవైద్యులు సుమారు 12 వేల మందిలోను సుమారు మూడువంతులు ఆంధ్రులే. గవర్నమెంటువారు రాష్ట్రమునందలి అన్నిప్రాంతములకును ప్రాతినిధ్యము కల్గునట్లుగా నామినేటుచేసినచో సబబుగా నుండెడిది. కాని అట్లుగాక నామినేటెడ్ సీట్లు 5 కును, అందరిని తమిళసోదరులనే నియమించుటచే ఆంధ్రులకు చాలా అన్యాయము కలిగినది. శ్రీ గవర్నమెంటువారు పునరాలోచించి యీ 5 స్థానములలో కనీసము 3 స్థానములైనను ఆంధ్రవైద్యులకొసంగుట వారి ధర్మమైయున్నది.

ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలివారును యితర ఆంధ్రప్రముఖులును యీవిషయమై తగు కృషిజరిపి, సఫలులచేసి సక్రమాందోళనము జరిపి, యీ అన్యాయము తొలగుటకై ప్రయత్నింతురుగాక యని కోరుచున్నాను.

ఆంధ్రయూనివర్సిటీ సెనేటు సభ్యత్వము

అనంతపురం సెప్టెంబరు 13:—

అనంతపురంజిల్లా లోకల్‌బోర్డ్సు, మునిసిపాలిటీలనుండి ఆంధ్ర యూనివర్సిటీ సెనేటునకు ఇదివరలో సభ్యులుగానుండినవారిగడువు ముగియుటచే మరల ఎన్నికలు జరిగెను. ఐదుమంది అందుకుగాను పోటీచేసిరి. (1) బి. కె. రమణప్పశెట్టిగారును (2) జి. సి. రామప్ప బి. ఎ. బి. ఎల్. గారు ఇద్దరును జిల్లాబోర్డు సభ్యులు. (3) సుల్తాన్ సాహెబ్‌గారు తాడిపత్రి మునిసిపల్ కౌన్సిలుశ్రీసభ్యుడు (4) డి. యన్. గోపాలకృష్ణయ్య.(5) గౌరా శ్రీరాములుగారు హిందూపురం మునిసిపల్ కౌన్సిలు సభ్యులు. ఇందులో మొదటివారగు రమణప్పశెట్టిగారిని కాంగ్రెసుపార్టీ తరఫున నియమించిరి. 10 వ తేదీ ఎన్నికలు జరిగెను.

నేన్న 12 వ తేదీ మూడుగంటలకు రిటర్నింగ్ ఆఫీసరగు ట్రెజరీ డిప్టీకలెక్టరుగారి ఆఫీసులో బేలటుపేపర్లు ఎంచబడెను. శ్రీ రమణప్పశెట్టిగారికి 49 ఓట్లున్ను, సుల్తాన్ సాహెబుగారికి 39 ఓట్లున్ను వచ్చినవి. జి. సి. రామప్పగారికి 2 న్ను ఇన్‌వాలిడ్ 6 ఓట్లు రమణప్పగారు సెనేటుసభ్యులుగా ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. వీరు మూడు సంవత్సరములకాలము సభ్యులుగా నుందురు. (స్వ. వి.)

అమెరికాకు ఐరోపుకు విమాన సర్వీసు

సరకులు కొనిపోవుటకు ప్రత్యేకపు మరతులు

వాషింగ్టను, సెప్టెంబరు 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల నుండి యూరోపుకు విమానములు నడుపుటకు అమెరికా సంయుక్తరాష్ట్రముల విమానకంపెనీయగు పాన్ అమెరికను విమానముల కంపెనీ ఏర్పాటు చేసినది. సెప్టెంబరు 25 వ తేదినుండి ఈ విమాన సర్వీసు ప్రారంభమగును. నిషిద్ధవస్తువు ఏదియులేదు, అని బ్రిటిషు కాన్సులు దగ్గర "ఏర్‌కర్సు" సర్టిఫికేటు పొందినగానిఈ విమానముల పైసరకు లెక్కించుకొనరు. సరకు లెక్కించుకొను విమానములువారమునకు మూడుసార్లు న్యూయార్కునుండి బయలుదేరి పోర్చుగలులోని లిస్బనుకు పోవును.

మరఫిరంగుల ఉత్పత్తి

అమెరికా సం॥ రా॥ లో ఐదింతలు హెచ్చుట

వాషింగ్టను, సెప్టెంబరు 14:—

అమెరికా సంయుక్త రాష్ట్రములలో 13 నెలలకు ముందు తయారు అగుచుండిన మరఫిరంగుల కన్న నాలుగై దింతలు ఇప్పుడు ఎక్కువగా తయా రగుచున్నవి. మరఫిరంగులను చేయు ఫ్యాక్టరీలు రెండు మాత్రమే అప్పుడుండెను. ఇప్పుడు పది ఫ్యాక్టరీలున్నవి.

బ్రెస్టుపై బ్రిటిషు విమానదాడి

(88)

ఉత్తర ఫ్రాన్సులో కొన్ని నిమిషాలలో మూడు శత్రువిమాన నాశనం

నార్వేకోస్తాలో ఒక శత్రునావ ముంచబడును

లండను, సెప్టెంబరు 14:—

శనివారం రాత్రి బ్రిటిషుబాంబర్లు బ్రెస్టులోని డాకులపై దాడిజరిపినవి. డాకుల ప్రాంతమున చాలాబరువు బాంబులు వేయబడెను. జర్మను యుద్ధనావలు పారక్ హార్బర్సు, గ్నీసేనో ఉన్న నిర్జల డాకులలో బాంబులుపడుట గమనించబడెను. మరికొన్ని బాంబర్లు లాహోవ్రేడాకులపై బాంబులు వేసినవి. శనివారం రాత్రి ఉత్తర ఫ్రాన్సులోని విమానాశ్రయములపైకి పోరాట విమానములు వెళ్లినవి. దెసుచుండిన ఒక శత్రు విమానము నాశన మొనర్పబడెను. మన విమానము లేవీ నష్టంకాలేదు, అని విమాన మంత్రి వర్గమువారు ప్రకటించిరి. అమెరికాలో నిర్మింపబడిన హావల్ విమాన మొకటి ఉత్తర ఫ్రాన్సులో శనివారంరాత్రి గస్తీ తిరుగుచుండగా కొన్ని నిమిషాలలో మూడు జర్మనువిమానములను నాశనం చేసిన దని విమానమంత్రివర్గ వార్తా సంఘమువారు ప్రకటించిరి.

శత్రునావ ముంచబడుట

నార్వేకోస్తా బోర్తో ప్రాంతమునన్న శత్రునావలపైన, ఆ సమీపమునన్న సైనిక లక్ష్యములపైన నాకాదళ విమానములు దాడిజరిపినవని ఆడ్మిరాల్టీవారు ప్రకటించిరి. ఆప్రకటన ఇట్లు తెలిపెను:— "శత్రుసరఫరాలపైన, ఉత్తర రష్యారంగముతో అతనికి సముద్రమువీద జరుగురాకపోకలపైన బ్రిటిషు నాకాదళము మరికొంత జయప్రదమైన చర్యదీసుకొన్నది. శుక్రవారం తెల్లవారగట్ల నాకాదళవిమానములు నార్వేకోస్తాలో బోడోప్రాంతమున నున్న శత్రునావలపైన, సమీపమునన్న మిలిటరీలక్ష్యములు దాడిజరిపినవి. సుమారు రెండువేలటన్నుల శత్రుసరఫరానావ ఒకటి ముంచబడెను. ఇతర నావలు పాడుచేయబడెను. ఒక అల్యూమినం కర్మాలయమునకు బాంబుతగిలించబడెను. అది తగలబడెను, ఒక విద్యుచ్ఛక్తి స్టేషనుపై బాంబులువేయబడెను. ఈ దాడులకు వెళ్లిన మన విమానములన్నీ భద్రంగాతిరిగివచ్చినవి."

వర్తకనావలకు ప్రారంభోత్సవము

రూ జ్వెల్టుగారు పన్యసింతురు

వాషింగ్టన్, సెప్టెంబరు 13:—

అమెరికా సంయుక్తరాష్ట్రములలో 13 వర్తకనావ లిటీవల నిర్మింపబడినవి. వీటికి ప్రారంభోత్సవము జరుపుటకు రూజ్వెల్టుగారు పన్యసించవచ్చును.

నైప్రసు రక్షణ ఏర్పాటు

కొత్తసేనలు వచ్చినవి

నికోసియా, సెప్టెంబరు 14:—

నైప్రసుకు కొత్తగా సహాయసేనలు వచ్చినవని అధికారరీత్యా తెలుపబడినవి. అందులో కవచితదళములు కూడ ఉన్నవి అందువల్ల, నైప్రసు చరిత్రలో ఎన్నడూ లేనంత బలంగా ఇప్పుడు రక్షణనేన ఉన్నది. దండయాత్ర జరిగితే ఎట్లు ప్రతిఘటించవలెనో, సుమ్మట సైనికులు, ఆకాశభటులు దూకితే ఏమి చేయవలెనో, బాగా సాధకములు జరిగినవి. తూర్పుమధ్య ధరాసముద్రమున ఆయువుపట్టువైన ఈ లంకను రక్షించడానికి బ్రిటను దృఢనిశ్చయంతో నుండుటవల్ల ఈ లంకప్రజలు చాలా ధైర్యంగా నున్నారు. క్రాటులోకలిగిన అనుభవపాఠము బాగా నేర్చుకొనబడెను. ఇటీవల అప్పుడప్పుడు ఇటాలియను విమానములు వెన్నెలరాత్రులలో దాడులు జరుపుచుండినవి గాని, అవినిష్ఫలంగా నుండెను.

బ్రిటనుపై శత్రువిమానదాడి

అతిస్వల్పనష్టము కలిగెను

లండను, సెప్టెంబరు 14:—

శనివారంరాత్రి బ్రిటనుపై జర్మను విమాన దాడులు కొద్దిపాటిగా జరిగెను. చాలా కొద్ది శత్రువిమానములు తూర్పుకోస్తాపైకి వచ్చి, కొద్దిచోట్ల బాంబులువేసినవి. అతి స్వల్ప నష్టం కలిగెను. జననష్టం కలిగినవార్త రాలేదు, అని విమాన మంత్రివర్గంవారు ప్రకటించిరి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

మైసూరు దసరా

(1941 సెప్టెంబరు 22 మొదలు 30 వరకు)

దసరా డోరేగింపు 30-9-1941

ఈ రైల్వేమీద కొన్ని ముఖ్య స్టేషనులనుండి మైసూరునకు, 1941 సం॥ అక్టోబరు 15-వ తేది అర్ధరాత్రితో తిరుగు ప్రయాణమును పూర్తిచేయు లాగున, 1941 సం॥ సెప్టెంబరు 19-వ తేదీ మొదలు 30-వ తేదీ వరకు చౌక రిటరన్ టిక్కెట్లు యివ్వబడును.

వివరములకు, మీ దాపున నున్న స్టేషన్‌మాస్టరునకు గాని లేక చీఫ్ కమ్మర్షియల్ మానేజరు, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పాక్కుటౌను, మద్రాసునకు గాని, వ్రాయుడు.

భీమా చేసికొని దేశసంపదను వెంపొందించుడు

ప్రతివ్యక్తియొక్క ఆర్థిక స్వాతంత్ర్యమే, జాతి ఆర్థికబలప్రమాణము.

ప్రస్తుత ప్రపంచ సంక్షోభములో ఇన్సూరెన్సు పాలసీ హోల్డర్లందరు వారివారి ఇన్సూరెన్సురక్షణలను సరిచూచుకొని, అనూహ్యమైన భవిష్యత్తునకు అవి ఎంత రక్షణీయముగా నున్నవియు తెలుసుకొనవలెను.

తమరక్షణకై ఇంకను ముందుగా జాగ్రత్తపడని వ్యక్తులు, ఆలస్యము లేకుండ తగిన కట్టుదిట్టము చేసికొని దేశసౌభాగ్యమునకు తోడ్పడుడు.

★

స్థాపితము : 1906.

నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధాన కార్యాలయం : కలకత్తా.

బ్రాంచి ఆఫీసు :

"నేషనల్ ఇన్సూరెన్సు భవనము"

362, వైనాబజారురోడ్డు, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

సబ్ ఆఫీసులు : 171, న్యూ స్ట్రీట్, మధుర.

5, కెంపెగౌడ రోడ్డు, బెంగుళూరు.

సలహా తీసికొని నేడే వ్రాయుడు.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తవృద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజితో.

పి. ఆర్. మెడికల్‌హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి.

ఎక్కువ ఎంట్రీలు పంపువారికి ప్రత్యేక బహుమానము

వేదవ్యాస పజిల్స్ నెం 3 రు

★రు. 225 బహుమానాలు★

మొదటి బహుమానము రు 150/- రెండవ బహుమానము రు 50/- మూడవ బహుమానము రు 25/-

ముగింపుతేదీ 30-9-41

1 స	2 ర	3 స్వ	తి	4 ద్వై		ము	
5 ద	క్షా		మ	6 పా	ర		7 ము
	ధి	జ్య		8 య	ధే		ము
ము		9 ము				10 క	
	11 తి	మ్మ		డు	12 ము		వు
13 అ	బ్బ		ము		ద్గ	ర	14 భే
15 బ		16 ము		రు		17 ము	
	18 జా	ర		డు	ము		డు

— ఆధారములు —

అడ్డము :—1. బ్రహ్మదేవుని భార్య (అ 4) 4. జీవాత్మ, పరమాత్మలకు భేదము నెప్పెడిమతము(అ 3) 5. త్రిలింగదేశములో నుండు పుణ్యక్షేత్రము (అ 4) 6. అనేక ఆయుర్వేద ఔషధములలో ఇది చేరును (అ 4) 8. నవనాగరికులు సనాతనాచారములను నిడనాడి ఇట్లు ప్రవర్తించుచున్నారు (అ 4) 11. వెంకటేశ్వరస్వామి (అ 4) 13. ఇప్పటి యుద్ధములో బ్రిటిషువారి ధైర్యసాహసములు దీనిని కలిగించుచున్నవి (అ 4) 15. ఇదిలేనివాడు ఏపనిని చేయలేడు (అ 3) 16. ఒకవ్యక్తితో మఱిఇద్దరు వ్యక్తులు చేరినయెడల ఇందరగురురు (అ 3) 17. పాడరక్షలు లేనప్పుడు ఇది గ్రుచ్చుకొనవచ్చును (అ 2) 18. లేనకు భార్యయందు పుట్టిన కొడుకును ఇట్లు పిలుతురు (అ 4).

నిలువు :—1. దీనిలో మనుష్యులు నివసింతురు (అ 4) 2. పోలీసు అధికారి (అ 4) 3. మన దేశస్థులు దీనిని కోరుచున్నారు (అ 4) 4. వ్యాసుడు (అ 5) 7. మోక్షేచ్ఛగలవాడు (అ 4) 9. వ్యాధి ఉపద్రవలక్షణములతో కూడియున్నప్పుడు ఇట్లున్నదని చెప్పగుగు (అ 4) 10. దీనిని చెలిగించి దేవునికి హారతి ఇచ్చెదరు (అ 4) 12. భీముడు దీనితో దుర్యోధనునితొడలను విరుగగొట్టెను (అ 4) 13. స్త్రీ (అ 3) 14. ఇతనికి ఒకవిషయమునగూర్చి తెలియజెప్పుటకు బ్రహ్మదేవునికిగూడ సాధ్యముకాదు (అ 3).

నిబంధనలు :—1. ఈపోటీలో పాల్గొనువారు కూపన్ 1-కి రు 0-4 0 మాత్రము చెల్లించవలెను. 3 కూపన్లు ఒకేసారి ఒకే అడ్రసుతో పంపువారు రు 0-10-0 మాత్రము చెల్లించవచ్చును. 6 కూపన్లు ఒకేసారి ఒకేయడ్రసుతో పంపువారు రు 1-0-0 మాత్రము చెల్లించవచ్చును. ప్రవేశరుసుము పోస్టుబిళ్లలుగాని, మనియార్డరుద్వారాగాని, పోస్టల్ ఆర్డరుగాని పంపవలెను. మనియార్డరుద్వారా పంపువారు రశీదు కూపన్లతో పంపవలెను. పోస్టల్ ఆర్డరు క్రాసు చెయ్యరాదు. ఎంట్రీలు, సొమ్ము, ఉత్తర ప్రత్యుత్తరములు అన్నీ మానేజరు "అడ్వర్టయిజర్" పేరనే జరగవలెను. 2. జవాబులు మా అచ్చుకాపన్లమీదనే వ్రాయవలెనను నిబంధనలేదు. తెల్లకాగితంమీద గళ్లుచేసి, గళ్లుతుడుపులు, దిద్దుబాట్లు లేకుండా స్పష్టంగా నింపి పంపవచ్చును. 3. మూడు ఎంట్రీలకు తక్కువ పంపరాదు. 4. తక్కిన నిబంధనలు యథాప్రకారము. బహుమానాలకు :—

మేనేజరు, "అడ్వర్టయిజర్" విజయనగరము

విదేశధరలు

(రూటరు ప్రత్యేకపత్రిక్స్)

లండను మార్కెటు

లండను, సెప్టెంబరు 13:—

	తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4 02 1 2
టు		4.03½	4 03½
,, మాడ్రిడ్		40.10	40.50
,, మాంట్రియల్		4 43 4 47	4 43 4 47
,, బరబ్కు		17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(కొ)		1/5-15/16	1/5-15/16
,, బొంబాయి (వి)		1/6	1/6

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 13

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
అక్టోబరు	17.90/17.93	7 89/17 89
డిసెంబరు	18 09/18.11	18 08/18.10
జనవరి 1942	18 14/18 14	18 13/18.13
మార్చి	18.30/18.31	18.29/18.29
మే	18.43/18.45	18.40/18 4
జూలై	18.50/18.50	18.44/18.44
మధ్యరకము హాజరు	8.59	8.59

October (Highest) 17.98 at 10 39
,, (Lowest) 17.81 at 11.42

న్యూయార్కు మారకం

న్యూయార్కు, సెప్టెంబరు 13: —

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు		
లండను మీద	4.03½	4.03½

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెంబరు 13:—

బొంబాయి ఎక్సుఛేంజి మార్కెటులో వ్యాపారము నిలకడగాఉంది. తాతాఉక్కు ఫ్యాక్టరీలు షేర్లు అనుకూలం కావలసిన ఒత్తిడి కన్పించలేదు. మిల్లుల షేర్ల కిమ్మతులు బాగుపడినవి.

గవర్నమెంటు సెక్యూరిటీలు

2¾% బుణము 97/12, 3% బుణము 1941 100/1, 3% 1951/54 99/13, 2% 1963-65 95/-, 3½% వడ్డీ ప్రభుత్వపత్రములు 96/-, 3½% బుణము 1947/50 103/4, 4% 1943 103/15, 4% బుణపత్రం 1960-70 110/8, 4½% 1955-60 114/-, 5% 1944-55 111/6, 3% 1946 102/ ,

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు 336/4, బొంబాయి కలంకారి 1220/-, సెంట్రల్ ఇండియా 388/-, సెంచరీ 519/-, కొలాబా 220/-, గోకాక్ 257/8, ఇండియన్ స్టీలింగ్ 148/-, కోహినూర్ 5 1/0, ఫోనిక్సు 330/-, పోలాపూరు 400/0, సెంప్లెక్సు 154/8, స్వదేశి 396/-, విష్ణుమిల్లు దూది 1361/-,

మిశ్రమములు

ఆల్కాక్ 625/-, బిలాపూర్ షుగర్ 238/-, బొంబాయి, బర్మా 527/8 బొంబాయి బర్మా(కొత్తది) 178/12, బొంబాయి స్టీం 405/0, బొంబాయి టెలిఫోన్ 85/-, బొంబాయిట్రామ్ 157/ , బ్రిటిష్ బర్మా పెట్రోల్ 3 10 0, సింధియా స్టీం 25/15, శివరాజ్‌పూరు 41/12, ఆంధ్రవల్లి 1755/-, తాతా పవర్ 1845/-, తాతా హైడ్రో 191/8, తాతా స్టీల్ (డిఫర్డు) 2137/8, తాతా (ఆర్డినరి) 397/-, ప్రెమియర్ కన్‌స్ట్రక్షన్ 128/-, ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ 35/2, బర్మా కార్పొరేషన్ 4/11- ఇండియన్ కాపర్ 2/4/0, ఎలెక్ట్రిక్ అజ్మీరు 12/2, బొంబాయిసుబర్బను 187/-

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెని 154/8 న్యూ ఇండియా ఇన్షురెన్సు 55/-, తాతా స్టీల్ 6% 1-వ బుణము 213/-, 7½% ,, 2-వ బుణము 162/8

బ్యాంకులు

సెంట్రల్ బ్యాంకి 49/2, ఇంపీరియల్ పూర్తిగా చెల్లించినది 1621/4, సగము చెల్లించినది 401/4, బ్యాంకు ఆఫ్ ఇండియా 147/8, 5జక్సు బ్యాంకు 112/8.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ

13-9-41 శనివారం

ముదలు

ప్యారహాంటు పిక్చర్సు హిందీ టా

దొంగల గుంపు

మాస్టర్ నవీనచంద్ర, వసంత్ పహెల్వాన్, బాబా, మన్సూర్, ఆలీ & మీర్జాకర్, మిస్. మోతీ, పుష్పరాజ్.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.

రాబోవు అరవ టాకీ:—

రాయల్ టాకీస్ వారి

శకుంతల

తేదీకై ఎదురు చూడుడు

జూహూలో సివిలువిమాన శిక్షణకేంద్రము

బొంబాయి పత్రికా ప్రతినిధులు మూకుట

బొంబాయి, సెప్టెంబరు 14: —

ఇండియాలో మూడుపెద్ద సివిలు విమాన శిక్షణ కేంద్రములలో ఒకటైనజూహూవిమానాశ్రయమునకు బొంబాయి పత్రికా ప్రతినిధులు బుధవారం ఉదయం వెళ్లి చూచివచ్చిరి

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 13:—

కలకత్తా స్టాకు ఎక్సుచేంజీయందు ధరలు హెచ్చినవి. కొనుగోలు ఎక్కువగా ఉండి. బజారు వ్యాపారస్థులు తదితరులు కొన్నారు. బొగ్గుగనుల, జూటుమిల్లుల, చేయాకు కంపెనీల వాటాలు నిన్నటి కంటె హెచ్చుగా ధర పలికినవి.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 13

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

| | | |

ఆల్బండు
కైమ్ పోమేడ్
బాదము పైలం వేసినం
దున కన్నులకు పాటు వచ్చేయును

ఆంధ్రపత్రిక

మలబార్
వీణాసబ్బు

నాయకులను విడుదలచేయవలెను

రాజకీయవాతావరణమునందు మార్పు కలిగింపవలెను

సర్ జగదీశ ప్రసాద్ సూచన

బ్రిటను తన వాగ్దానమును చెల్లింపవలెను

రాజకీయప్రతిష్టంభనను అంతముకావలసినచో దేశమునందలి రాజకీయ వాతావరణమునందు మార్పు కలిగింపవలెను. ఇందుకుగాను రాజకీయఖైదీలవిడుదల అత్యవసరము అని 'స్టేట్స్‌మెన్' పత్రికయందు సర్ జగదీశ్ ప్రసాదుగారు వ్యాసమును వ్రాసిరి:—

ఆయనవ్యాసములో ఈ క్రింది భాగము ముఖ్యమైనది:—

యుద్ధానంతరము పార్టీ ప్రభుత్వమునకు అంతరాయములేకుండ ప్రస్తుతము, యుద్ధసమయములో రాష్ట్రములయందు జాతీయ ప్రభుత్వమే రచింపబడుచో రాజకీయప్రతిష్టంభనము తొలగవచ్చును. ఈసూచన నాలోచింపవలెనన్న, పార్టీప్రభుత్వమే యుండవలెనను కోర్కెను పార్టీ నాయకులు వదులుకొనవలసియుందురు. పాకిస్థానుపై నాధారపడు రాజ్యాంగవిధానము కావలెనువారు తమ కోర్కెలను మానుకొనవలసియుందురు. రాష్ట్రములలో కాంగ్రెస్ ప్రధానులు, పండితజవహర్‌లాల్ నెహ్రూగారివంటి ప్రముఖులు ఖైదీలలో నున్నంతకాలము యిట్టి సూచన గావించుటకే వీలులేదు. అదిగాక, యిట్టివారిని యెడతెగకుండ ఖైదులలో నుంచుటవలన చాలమందికి కడుపుమంట కలిగినది. ఈస్థితిలో రాజకీయ సమస్యను శాంతముగా విచారించుటకుర్హత మనుదున్నది.

రాజకీయఖైదీలను ఒకరాష్ట్రములోనొక విధముగాను, మరియొక రాష్ట్రములో మరియొక విధముగాను చూచుచున్నారు. ఇందువలనగూడ ప్రజలలో అసంతృప్తి ప్రబలియున్నది. చెరసాలలలో రాజకీయఖైదీలకుఅసంతృప్తికలిగించు పనులేమియు చేయగూడదను సద్ధతినికొన్ని రాష్ట్రములవారు అవలంబించుచున్నారు. యుద్ధప్రయత్నమును ప్రతిఘటించిన వారిని దాక్షిణ్యముతోగూడ రాదని తలచి, కొన్ని రాష్ట్రములవారు రాజకీయ ఖైదీలను ఒత్తిడిచేయుచున్నారు.

శాసనోల్లంఘనము ఆపుచేయబడునను గారంటీలేనిచో విడుదలయైనవారు వెంటనే తిరిగి అరెస్టగుటయు, ప్రజలలో ఉద్రేకము అసంతృప్తి ప్రబలుటయు సంభవించుట తప్ప వేరు ప్రయోజనముండదని కొందరు వాదింతురు. ఇట్లుజరుగుటసంభవింపవచ్చును. వినను ధైర్యముచేసి ప్రభుత్వమువారు రాజకీయఖైదీలను విడుదలచేయవలసి యున్నది. ప్రభుత్వమువారికి తగినబలము కలదుగదా! రాజకీయ పరివర్తనను లెప్పుడును హేతుబద్ధములుగా నుండవు. హేతువుకుబట్టే అవి జరుగుచో బోయరు యుద్ధములో ఇంగ్లీషువారికి లొంగిపోయిన సేనాపతి యిప్పుడు బ్రిటిషుసేనలో ఫీల్డుమార్షలును, బ్రిటిషువారికి కుడిభుజమునై యుండడు.

ఇప్పుడు ఖైదులో నున్నవారి మనస్తత్వము గూడ మారియుండవచ్చును. విడుదలైనమీదట అందరు నొకచోటచేరి, స్థితిగతులను నిష్కపటముగా చర్చించుచో వారివైఖరి మరింతమారవచ్చును.

కాంగ్రెసుమంత్రులు—మైనారిటీలు

కాంగ్రెసువారు అధికారములోనుండగా మైనారిటీల రక్షించుటకు గవర్నరులు ఒక్కసారైనను తమ ప్రత్యేకాధికారములను నినియోగింపవలసిన అవసరము కలుగలేదనియు, మొత్తమునుమీద కాంగ్రెసు మంత్రులతో గవర్నరుల సంబంధములు చాల అనుకూలముగా నుండెనని అంగీకరింపబడెను. కాని అధికారులిప్పుడే మనుచున్నారు. కాంగ్రెస్ మంత్రివర్గములను నిరసించుటకు, వారు మహమ్మదీయులకు హానిచేయు టవసరము కాగు. తమకు అపచారము జరిగెనని మహమ్మదీయులు తమ మనములలో తలచిన చాలును అని వారనుచున్నారు. మహమ్మదీయులతో ఒడంబడిక చేసికొనకుండ కాంగ్రెస్ వారు తిరిగి మంత్రిపదవులలో చేరినచో ఉత్తర హిందూస్థానములో అల్లకల్లోలము జరుగునని వారనుచున్నారు. ఈ విషయములను మనమునం దిడుకొని మనము ఎమెర్సోగారి ప్రకటనలను విచారింపవలెను.

సమాస్తము

ఇండియాప్రభుత్వశాసన మింకను అమలులో నున్నది. అది యింకను రద్దుచేయబడలేదు. సరసమగు కొంతకాలములో దానిని సంస్కరించుట లేక పూర్తిగా మార్చుట వీలగుచో మంచిదే. లేనిచో 1935 సం॥ లో బ్రిటిషు ప్రభుత్వమువారు, తమ పార్టీలోనే బలవంతులగువారిని ప్రతిఘటించి చర్యకైకొన్నట్లు యిప్పుడుగూడ చేయవలెను. భారతదేశ ప్రజలకు అనేకసార్లు చేసిన వాగ్దానములను వారు చెల్లించి, కేంద్రమున బలీయమగు ప్రభుత్వమును, అధినివేశములలో నేర్పరుపబడినట్టి ప్రభుత్వము నేర్పరుపవలెను. స్వాతంత్ర్యము, ప్రజాప్రతినిధి ప్రభుత్వ సిద్ధాంతములపై నాధారపడిన ప్రభుత్వములను అధినివేశములలో నేర్పరుచుటచేతనే, బ్రిటిష్ ప్రజలకుకష్టము కలిగినప్పుడెల్ల వారు బ్రిటెను పక్షమునచేరి పోరుట సంభవించెను. ఇందువలననే అమెరికా సం॥ రా॥ములు ఈ యుద్ధములో బ్రిటెను పక్షమున చెరుట గూడ సంభవించినది. భారతదేశమునేక శతాబ్దములనుండియు నిరంకుశ పరిపాలనముయొక్క రుచివిని మాచినది. స్వాతంత్ర్యమునకును, ప్రజాప్రతినిధి సంస్థలకును భారతదేశము పరితపించుచున్నది. ప్రపంచకశ్రేయోమునకై ప్రజాప్రతినిధి సంస్థలను, పార్లమెంటరీ విధానమును ఆంగ్లేయులు కనిపెట్టియుండిరి. ఈ సంస్థలుతమకు ఉపకరించునో లేదో అని భారతీయులు నిర్ణయించుకొనుటకు బ్రిటిషువారు అవకాశ మొసంగెదరు గాక!

ఒరిస్సాలో అవిధేయ కాంగ్రెసువాదులు

సంజాయిషీ కోరబడుట

కటకం, సెప్టెంబరు 14:—

ఒరిస్సాలో కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ చీఫ్విప్పు శ్రీప్యారి శంకర రాయిగారు పండిత గోదావరిమిశ్రాగారి నాయకత్వమున ఒరిస్సా అసెంబ్లీలో ఏర్పడిన కొత్తపార్టీలో చేరినట్లు అసోసియేటెడు ప్రెస్సుకు తెలుపబడెను.

ఈ కొత్తపార్టీలో చేరినట్లు దెలుపుతు నొకప్రకటన గావించినందుకు శ్రీ విశ్వనాథ బేరా, శ్రీ నిధిదాస్ గార్లనుండి క్రమశిక్షణ కై యేల చర్య గైకొనకూడదని సంజాయిషిని ఉత్కళరాష్ట్ర కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు కోరినట్లు తెలుస్తున్నది.

గత జూలైలో కోయలిషను మంత్రివర్గం యేర్పాటుచేయుటానికి యత్నించిన సందర్భమున పండిత గోదావరిమిశ్రా, శ్రీ దివాకరు పట్నాయిక్, శ్రీ జదువణి మంగరాజ్, డా॥ అతల్ బిహారి ఆచార్యాగార్ల విషయంలో యింతకుపూర్వమే క్రమశిక్షణ చర్యగైకొనబడెను.

మహాకోసల కాంగ్రెసు అధ్యక్షునికి వెరోలు

జబ్బల్పూరు, సెప్టెంబరు 14:—

తండ్రి జబ్బుగా నున్న కారణమున పెరోలుపై వదిలివేయబడిన మహాకోసలకాంగ్రెసు అధ్యక్షుడు పండిత గిరిజా శంకరు అగ్నిహోత్రిగారు జబ్బల్పూరుకు వచ్చారు. వారి తండ్రి దేహస్థితి క్షీణించినందున సెప్టెంబరు 19 వ తేదీతో నుగిసే వారి పెరోలును యింకా పొడిగించవలసిందని ప్రభుత్వం కోరబడినట్లు తెలుపబడుచున్నది. (అ. ప్రె)

ప్రతిష్టంభ నివారణ

చర్చిలుగారిప్రకటనపట్ల అసమ్మతి

జాతీయప్రభుత్వాన్ని నిర్మింప గోరుట

ఢిల్లీలోను లాహోరులోను బహిరంగసభలు

ఢిల్లీ, సెప్టెంబరు 14:—

అట్లాంటికు చార్టరు ఇండియాకు వర్తించదని బ్రిటను ప్రధానమంత్రి మిస్టరు చర్చిలుగారు చేసిన ప్రకటనపట్ల అసమ్మతిని తెలుపుటకు దేశమందంతటా నేడు బహిరంగ సభలను జరుపవలెనని పండిత మదనమోహన మాలవ్యాగారు ప్రకటించినందున నేడు ఢిల్లీలోను, లాహోరులోను బహిరంగసభలు జరిగాయి. ఈవాళపొద్దున్న ఢిల్లీలో బహిరంగసభ జరిగింది. "బ్రిటను దేశముతోను, అధినివేశనాలుతోను సమానమైన గౌరవస్థానం ఇండియాకు కూడా వుందని బ్రిటను దొరతనంవారు వెంటనే ప్రకటించవలెను. వెంటనే జాతీయ ప్రభుత్వము గవర్నరుల పరిపాలనకిందవున్న రాష్ట్రాలలో మంత్రివర్గాలను మళ్లీ యేర్పరచవలెను అనే తీర్మానం ఆమోదించబడెను.

లాహోరు సభ

ఈవాళ సాయంకాలంలో లాహోరులో చర్చిలుగారి ప్రకటనపట్ల అసమ్మతిని తెలపడానికి బహిరంగసభ జరిగింది. ఈ దిగువ తీర్మానమును రాజానరేంద్రనాథుగా రుపపాదించారు.

యుద్ధం ముగిసినవెంటనే బ్రిటనుతో సమాన గౌరవప్రదమైనస్థానం ఇండియాకు కూడా కలిగించబడును.

అని బ్రిటను దొరతనంవారు వెంటనే మిక్కిలి స్పష్టంగా ఒక ప్రకటన చెయ్యవలెను. ఇప్పుడు తూర్పు దేశంలోను, పశ్చిమదేశంలోను యుద్ధంతీవ్రంగా జరుగుతూవుంది. అతి శీఘ్రంగానే ఇండియాకు చాలా ప్రమాదం కలుగవచ్చును. గనుక యీలాటి ప్రకటనను బ్రిటనుదొరతనంవారు వెంటనే మిక్కిలి స్పష్టంగా చెయ్యవలెను. యుద్ధం ముగిసేవరకు విదేశీయుల బారినుంచి భారతదేశమును రక్షించడానికి సెంటరులో జాతీయప్రభుత్వము నేర్పరచవలెను. బ్రిటను దొరతనంవారు ఇదివరకు చేసిన సాంఘికపరిష్కారము యుద్ధం ముగియగానే రద్దు చేయ్యవలెను దానితోపాటు దేశంలో మతసాంఘిక దురభిమానమునుకూడా నిర్మూలించవలెను. ప్రస్తుతం గవర్నరులపరిపాలనలోవున్న రాష్ట్రాలలో మళ్లీ మంత్రివర్గాలనేర్పరచవలెను. దేశంలో శాంతిని నెలకొల్పడానికి డిటెనీసులను రాజకీయఖైదీలను అందరినీ వెంటనే వదలివేయవలెను".

ఈ తీర్మానము నుపపాదిస్తూ నరేంద్రనాథుగారీలాగు చెప్పారు. "అధినివేశాలతో సమానగౌరవంగల స్థానం యిండియాకుకూడా కలుగజేయబడునని చర్చిల్‌గారు చెప్పలేదు. ఇండియాలో వున్న అన్ని జాతులవారికీ ముందుగా సమాధానం కలగవలెననే మామూలుపాటనే యిపుడుచర్చిలుగారు మళ్లీ పాడారు. ఇదికొనసాగదని చర్చిలుగారికి తెలుసును. ఇండియాలో స్వపరిపాలనం యేర్పరచడం లేకపోవడంవల్లనే అసాధ్యమైన యీమరణకుట చర్చిలుగారు మళ్లీకోరారు. బ్రిటిషు కామన్ వెల్త్‌లోని యితర దేశాలలోకూడా వేరువేరు జాతులవారున్నారు. కెనడాలో ఫ్రెంచివారు ఇంగ్లీషువారు వున్నారు. దక్షిణాఫ్రికాలో డచ్చివారు, ఇంగ్లీషువారు వున్నారు. ఆదేశాలలో వేరువేరు జాతులహక్కులను దొరతనాలవారు కాపాడుతూవున్న పద్ధతికీ ఇండియాలోని పద్ధతికి చాలా తేడావుంది.

20-8-1917 వ తేదీని చేసిన వాగ్దానమును నెరవేర్చవలెనన్న అభిప్రాయం బ్రిటను దొరతనంవారికి లేదని చర్చిలుగారి వ్యాఖ్యానంవల్ల స్పష్టమవుతూవుంది. (అ. ప్రె.)

సర్ హెచ్. పి. మోడిగారి అభిప్రాయము

జబ్బల్పూరు, సెప్టెంబరు 14:—

వైస్రాయి కార్యవర్గమందు చక్షుశాఖాధ్యక్షుడగు సర్ హెచ్. పి. మోడిగారు జబ్బల్పూరులో ఒకరోజు ఉండి యీవాళ మధ్యాహ్నం కలకత్తా వెళ్లారు. వారికడ ఫిరంగులు తయారుచేయు ఫాక్టరీని, మందుగుండు ఫాక్టరీని, సైనికుల తర్ఫీదుమకాములను చూచారు. ఇండియా నుపపాదిస్తూ నరేంద్రనాథుగారీలాగు చెప్పారు. "అధినివేశాలతో సమానగౌరవంగల స్థానం యిండియాకుకూడా కలుగజేయబడునని చర్చిల్‌గారు చెప్పలేదు. ఇండియాలో వున్న అన్ని జాతులవారికీ ముందుగా సమాధానం కలగవలెననే మామూలుపాటనే యిపుడుచర్చిలుగారు మళ్లీ పాడారు. ఇదికొనసాగదని చర్చిలుగారికి తెలుసును. ఇండియాలో స్వపరిపాలనం యేర్పరచడం లేకపోవడంవల్లనే అసాధ్యమైన యీమరణకుట చర్చిలుగారు మళ్లీకోరారు. బ్రిటిషు కామన్ వెల్త్‌లోని యితర దేశాలలోకూడా వేరువేరు జాతులవారున్నారు. కెనడాలో ఫ్రెంచివారు ఇంగ్లీషువారు వున్నారు. దక్షిణాఫ్రికాలో డచ్చివారు, ఇంగ్లీషువారు వున్నారు. ఆదేశాలలో వేరువేరు జాతులహక్కులను దొరతనాలవారు కాపాడుతూవున్న పద్ధతికీ ఇండియాలోని పద్ధతికి చాలా తేడావుంది.

20-8-1917 వ తేదీని చేసిన వాగ్దానమును నెరవేర్చవలెనన్న అభిప్రాయం బ్రిటను దొరతనంవారికి లేదని చర్చిలుగారి వ్యాఖ్యానంవల్ల స్పష్టమవుతూవుంది. (అ. ప్రె.)

సరాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగల వర్తకులు

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

ఫజులులుహకుగారి రాజీనామాలు

కలకత్తాలో రెండు పోటీసభలు

అనుకూలురసభ

కలకత్తా, సెప్టెంబరు 14:—

బెంగాలు ప్రధాని ఫజులులుహకుగారు భారత ముస్లింలీగుసభ్యతకున్నూ, నేషనలిస్టుఫెస్సు అడ్విజరీబోర్డు సభ్యతకున్నూ రాజీనామాలనిస్తూ పత్రికలలో ప్రకటనచేశారు ఫజులులుహకుగారి పక్షంవారు యిందుకు ఫజులులుహకుగారిని ప్రశంసించడానికి యీవాళ సాయంకాలం కలకత్తా మైదానంలో ఆక్టర్లోనీ స్మారకచిహ్నంవద్ద భారత అసెంబ్లీసభ్యుడు సర్ అబ్దుల్ హాలీం ఘజనవీగారి అధ్యక్షతకింద బహిరంగసభను జరిపారు. "కలకత్తా నగరంలోను, వెలుపలలోను నివసిస్తూవున్న ముస్లిములందరు తమకు ఫజులులుహకుగారిమీద సంపూర్ణ విశ్వాసం వుందని యిప్పుడు మళ్లీ స్పష్టంగా లోకానికి చెల్లడిచెయ్యవలెను. హకుగారు 50 యేళ్లనుంచి ఇండియాలో, ఇస్లాం మతమునకున్నూ, ముస్లింసంఘమునకున్నూ అధికమైన సేవచేస్తున్నారు. హకుగారు యిప్పటి ముస్లిం నాయకులందరిలోను అగ్రగణ్యుడు. ముస్లిములు ముఖ్యంగా ముస్లింవిద్యార్థులు ముస్లిం రాజకీయనాయకులకు లొంగిపోగూడదు. ఈ విషమసమయంలో భారతముస్లిములలో చీలికలు కలగగూడదు గనుక కొందరు చేస్తున్న దుర్బోధనలను భారత ముస్లింవిద్యార్థులు వినగూడదు. బెంగాలులోవున్న 330 లక్షల ముస్లిముల భావిస్థితి విషయంలో యీ రాష్ట్రంతో సంబంధంలేనివారు తమ పలుకుబడినిపుపయోగించగూడదు అని హకుగారు వార్నింగు ఇచ్చినందుకే సభవారు హక్కుగారిని ప్రశంసిస్తున్నారు. హక్కుగారు వెంటనే బెంగాలు మంత్రివర్గంలో మార్పులను కలుగచేయవలెను. మంత్రులలో వకరిని వెంటనే తొలగించవలెను."

ఈరీతిగా సభలో తీర్మానం ఆమోదించబడిన తర్వాత మైదానంలో వున్న పెక్కువందలమంది ముస్లిములు వూరేగింపుతో హకుగారిభవనంవద్దకు వెళ్లి హక్కుగారియందు తమకు సంపూర్ణ విశ్వాసం వుందని చెల్లడించడానికి హర్షధ్వనులను జరిపారు.

* * *

హకుగారికి ప్రతికూలంగావున్నవారి సభ

ఆ సమయంలోనే ఆస్థలంలోనే హక్కుగారికి ప్రతికూలంగవున్న కలకత్తా మండల ముస్లింలీగువారు ఆజ్జులు మోమిరుగారు మరి వక బహిరంగసభను జరిపారు.

"ఈ సభవారికి జిన్నాగారి పట్ల సంపూర్ణ విశ్వాసంవుంది. హకుగారు ముస్లిములలో చీలికలను కలిగించడానికి బెంగాలీ ముస్లిములు యితర ముస్లిములు ముస్లిములలో అధిక సంఖ్యాకులు అల్పసంఖ్యాకులు అనేవిభేదాలను కల్పించారు. బెంగాలులోవున్న 330 లక్షల మంది ముస్లిములను తానే ప్రతినిధినని హకుగారన్నారు. ఇదినిజంకాదు. బెంగాలు ముస్లిములకు ముస్లిములేనవక్కటే ప్రతినిధి. బెంగాలు ముస్లిములందరు భారత ముస్లింలీగే తమ ప్రతినిధి అని అంగీకరించారు. భారత ప్రభుత్వసంఘసభ్యులసంఖ్యను హెచ్చించుట, నేషనలు డిఫెన్సు సలహాసంఘము నేర్పరుచుట మొదలయిన విషయాలలో భారతముస్లింలీగు వారి అభిప్రాయములను బెంగాలు ముస్లిములు పూర్తిగా ఆమోదించారు." అనే తీర్మానం ఆమోదించబడెను.

ఇండియా సింహళ రాయబారం

ప్రతినిధుల ఆఖరుసభ

ఫలితమునుగురించి ప్రకటన

కొలంబో, సెప్టెంబరు 15:—

ఇండియా సింహళప్రభుత్వములు ప్రతినిధుల ఆఖరు సభ యీవాళ పొద్దున్న జరిగింది. నిన్నను సాయంకాలంవరకున్నూ మళ్లీ యీవాళ వుదయమున్నూ రెండు దేశాల ప్రతినిధులు చాలా చురుకుగా పని చేస్తూనే వున్నారు. కాని సమాధానం కుదిరే సూచన లేవీ కనపడడంలేదు. ఈ వాళ సభలోకూడా సమాధానం కుదరకపోయినట్లయితే సంగతులను చెల్లడిస్తూ రెండు ప్రతినిధివర్గాలువారున్నూ ప్రకటనలను చేస్తారు. తరువాత వారు తమతమ ప్రభుత్వాలకు సంభాషణల ఫలితములను తెలియజేస్తారు. మళ్లీ అవకాశం కలిగితే రాయబారాలను జరపడానికి అభ్యంతరం కలుగకుండా చేస్తారు.

టర్కీ—బల్గేరియా యుద్ధసూచనలు

బల్గేరియాలో గొప్ప సైనికసమీకరణము

టర్కీతో యుద్ధముచేయుటకు గాదని నిపుణుల అభిప్రాయము

అంకారా, సెప్టెంబరు 14:—

అమెరికా సంయుక్తరాష్ట్రములు యుద్ధములో దిగు సూచనలు రూజ్వెల్టుగారి ఉపన్యాసములో ఇమిడియున్నవని చాలా శ్రద్ధగా పరికించుచున్న టర్కీ దేశీయుల దృష్టి ఇప్పుడు రష్యా బల్గేరియాకు చేసిన హెచ్చరికపై కేంద్రీకృతమైనది. బల్గేరియా రష్యాపై యుద్ధమునకు సిద్ధమగుచుండుట వల్లనే రష్యా విదేశాంగ మంత్రియగు మాలటావుగారు బల్గేరియాకు హెచ్చరిక చేసియుందురనియు, దీనినిబట్టి చూచినచో బల్గేరియాకు టర్కీపై దూకు ఉద్దేశ్యము లేదనియు టర్కీ దేశపు నిపుణు లభిప్రాయపడుచున్నారు

బల్గేరియా టర్కీపై విజృంభించదు

టర్కీతో వర్తకపు టాడంబడిక కుదుర్చుకొనుటకు జర్మనీ పంపిన ఆర్థిక నిపుణులకు హెర్‌క్లాడియస్‌గారు టర్కీని బెదిరించుచున్నారని బ్రిటిషు అమెరికను విలేఖరులు తలచుటవల్ల టర్కీ జర్మనీ మాటవినినచో బల్గేరియా టర్కీతో యుద్ధము చేయునట్లు జర్మనీ ప్రేరేపించునను వార్తను పుట్టించిరనియు, ఈ వార్తకు ఆధారము లేదనియు టర్కీ దేశీయుల అభిప్రాయము. వారిట్లు తెలుపుచున్నారు:—

"ప్రస్తుతం జర్మనీకిటర్కీకి ఎట్టితగాదాలు లేవు. జర్మనీ ఆర్థిక నిపుణులకు క్లాడియసుగారు రుమేనియాను ఇతరచిన్న బాల్కనుదేశములను బెదిరించినట్లుగా టర్కీని బెదిరించుట సాధ్యమునుకాదు. అట్లు బెదిరించినచో, టర్కీ తగిన జవాబు చెప్పనను భయముగలదు.

అదిగాక బల్గేరియాలో జర్మనుల సన్నాహములు టర్కీపై దండయాత్ర జరుగనలసినంత పెద్దయెత్తున జరుగలేదు. కాబట్టి బల్గేరియావల్ల టర్కీకి ఉపద్రవము ఏర్పడ దని చెప్పవచ్చును.

టర్కీ బలమును గుర్తెరిగిన వారనుటచే టర్కీతో వర్తకమునకు సంబంధించిన విషయముల తప్ప ఇతర విషయములకు క్లాడియసుగారెత్తనే లేదు. వర్తకసంభాషణలను మీతో టర్కీకి లేదు. ఎట్టి మరతులను విధించలేదు, గ్రీసు యుగోస్లేవియా బల్గేరియాలతో దొరకుపోగాకు ఆలివు నూనె టర్కీకి పంపిన, టర్కీదగ్గరనుండి అమెరికా సంయుక్తరాష్ట్రములు మొదలగు ఇతరదేశములు వాటిని కొనునియు, టర్కీద్వారా ఆదేశముల నాణ్యములను తాము బడయవచ్చుననియు జర్మనీ ఊహించుచున్నది. క్లాడియసుగారు టర్కీతో సాగించుచున్న సంభాషణలు ఇందుకొరకే."

బల్గేరియాలో సైనిక సమీకరణం

బల్గేరియాను యుద్ధసన్నద్ధముగా నుంచవలసిన పరిస్థితి ఏర్పడినదని బల్గేరియా మంత్రివర్గము నిశ్చయించినది.

ఇట్టి ప్రయత్నముల కడ్డుపడువారికిగాని, సైనిక రహస్యములను కనిపెట్టి శత్రువులకెరిగించువారికిగాని మరణదండన విధింపబడునని ప్రకటింపబడెను.

1921, 1922, 1923 లో జన్మించిన వారిలో విద్యార్థులు తప్ప మిగతవారిని నిర్బంధముగా సైన్యములో చేర్చుకొనుచున్నారు. ఈఉత్తరువులు బల్గేరియాకేగాక, బల్గేరియాకు ఇటీవల జర్మనీ ఇప్పించిన ప్రదేశములలోని వారికిగూడ వర్తించును.



మచ్చ లేకుండ
నివారణ చేయును.
కత్తిగాటులకు, కురుపులకు
దివ్యమైన మందు.
కురుపుమీదగాని, గాయమైనతావునగాని జాంబక్ రాచిన వెంటనే బాధ మాయమగును. నివారణ ప్రారంభమగును. జాంబక్‌లోని విలువగల వనమూలికల నూనెలు శరీరములోనికి ఇంకును. విషక్రిములను నిర్మూలించును. చీముపట్టనీయదు. శీఘ్రముగాను, సునాయాసముగాను నివారణ చేయును. నయమైన తావున అందనికొరమగు మచ్చలను ఏర్పడనీయదు. ఎగ్జిమా, మొలగజ్జి, వ్రణములు, బోదకాళ్లు, కురుపులు, మచ్చలు, మొటిమలు మున్నగువాటి కన్నిటికి జాంబక్ వాడుడు. జాంబక్ డబ్బీ ఒక రూపాయి, పెట్టెరు 2-4-0 లు సబ్బు రు 1/- పౌడరు రు 1/- ఏజంట్లు:—
దాదా అండ్ కో, పార్కుటౌన్, మదరాసు.
ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.
ZAM-BUK
ఇందులో జంతువుల క్రొవ్వు లేదు.

విటల్స్
ఒరియంటల్ బామ్
అన్ని నొప్పుల
అతిసులభముగా కుదురును

ఒక స్పెషల్ సబ్బు

గుడ్డలను ఎక్కువ తెల్లగా చేయుటకు
★ ఇంటిలో గుడ్డలను ఉతుకుట కష్టమనిపించదు
★ నాజూకైన గుడ్డలను చెడదు
★ మృగముల క్రొవ్వు ఏమాత్రము లేదు
టాటాలో నీళ్లు డిపార్టుమెంటు 19-వ, వాణిజ్యవీధి, మద్రాసు.
ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., లాయోపురం అండ్ బొంబాయి.

హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్., మచిలీపట్టణము.

కావలెను

విశాఖపట్టణం, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో ఆర్గనైజర్లుగాని, చీఫ్ ఏజెంట్లుగాగాని పనిచేయుటకు పలుకుబడిగల ఘనానా మనుష్యులు కావలెను.

జిల్లాకు ఒకరిద్దరుమాత్రమే నియమింపబడుదురు.

ధారాళమైన కమీషన్ షరతులు, శాశ్వత రెన్యువల్ కమీషను యివ్వబడును.

దరఖాస్తులు యీక్రింది చిరునామాకు 20-9-41 లోగా చేరవలెను.

ప్రధానకార్యాలయం: మచిలీపట్టణము, 4-9-41. } తల్లాప్రగడ రామారావు, జనరల్ మేనేజరు.

డెక్కన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్., బెజవాడ.

★ అసలైన దేశీయ సంస్థ

ఈ సంస్థలోనే మీ జీవితమును భీమాచేయుడు. చీఫ్ ఏజంట్లు, జిల్లావారి ఏజంట్లు, ఆంధ్రదేశమంతటను కావలెను.

వివరములకు హెడ్డాఫీసునకు గాని లేక హైద్రాబాదు ఆఫీసునకు గాని వ్రాయుడు.

వి. రామప్పరెడ్డిగారు, దేశముఖ్ మునగాల రాజాగారి బంగాళా పత్తేసుల్తాన్ లేన్ - స్టేషన్ రోడ్డు హైద్రాబాదు (దక్కన్.)

శ్రీ రాజా యన్. వి. రంగారావు బహద్దూర్ గారు, జమీందార్ ఆఫ్ మునగాల, సైర్మన్.

హిందీ తరగతులు

మదరాసు, సెప్టెంబరు 15:—

"మధ్యమ" "రాష్ట్రభాష" హిందీ తరగతులు నిర్మించియున్నవిధి హిందీ ప్రచార కార్యాలయం (జె. ఎం. ఐ. ఎ.) భవనములందు 18 వ తేదీ నుండి సాయంకాలం జరుగునని, దక్షిణ భారతహిందీ ప్రచార సభవారు ప్రకటించుచున్నారు.

గుంతకల్లు

సెప్టెంబరు 15:—

రైల్వేజంక్షన్‌అగు గుంతకల్లులో ప్లేగు ప్రారంభమైనట్లును కొన్ని కేసులు తగిలినట్లును తెలియుచున్నది. ఆరోగ్యశాఖవారు తగిన ఔషధములు తీసుకొనిపోయి వ్యాపింపకుండ పనిచేయుచున్నారని తెలిసినది. (స్వ. వి.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras.